
epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

యాదాద్రి భువనగిరి

శనివారం 19 ఆగస్టు 2017



20



వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్న మహిళలు. (ఇన్‌సెట్‌లో) వరలక్ష్మీ అమ్మవారు

యాదాద్రిలో.. వరలక్ష్మీ వ్రతాలు

20

హరితం.. ఆలస్యం



హరితహారంలో భాగంగా భువనగిరి మండలం రాయిగిరిలో మొక్కలు నాటుతున్న కళాశాల విద్యార్థినులు (ఫైల్‌ఫోటో)

● 1.32 కోట్ల మొక్కలకు నాటింది 47లక్షలు

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం అతి తక్కువగా ఉన్న జిల్లాల్లో యాదాద్రి ఒకటి. ఈ సమస్య నివారణకు, అడవుల అభివృద్ధికి ప్రభుత్వం హరితహారంలో పెద్ద పీట వేసింది. 1.32 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యంగా నిర్దేశించింది. మొదట్లో సజావుగానే సాగినా.. ప్రస్తుతం వ్యవసాయ పనులతో ఉపాధి కూలీల కొరత.. వర్షాల విరామం ఆటంకంగా మారింది. దీన్ని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలను కలెక్టర్ సమీక్షలు జరిపి దిశా నిర్దేశం చేశారు. మొత్తానికి ఇప్పటివరకు 47లక్షల మొక్కలు నాటారు.

ప్రతి పంచాయతీకి 40వేల మొక్కలు

హరిత హారానికి వ్యవసాయ పనుల ఆటంకం

వేధిస్తోన్న ఉపాధి కూలీల కొరత

లక్ష్యాలు అధిగమించేందుకు యంత్రాంగం ముమ్మరయత్నాలు

వివరాలు 6లో...



నిర్లిప్తత వీడాలి

- పనిచేయకపోతే జీతాలు నిలిపివేత
- గుంతలకు యంత్రాలు వినియోగిస్తే చెల్లింపుల్లేవ్
- హరితహారంపై సమీక్షలో కలెక్టర్ అనితా రామచంద్రన్



వివరాలు 6లో...

పాత బండి కొన్నారా.. !

● వెంటనే రిజిస్ట్రేషన్ చేయాల్సిందే..

ప్రతిరోజు వందలాది పాతవాహనాలను అమ్ముతుంటారు. రిజిస్ట్రేషన్లు మాత్రం చేసుకోరు. పేరు మార్చుకపోవడంవల్ల పాత వారి పేరునే రిజిస్ట్రేషన్ ఉంటుంది. కొనుగోలు చేసిన వారు ఏదైనా ప్రమాదానికి కారణమైనప్పుడు వాహనాల రిజిస్ట్రేషన్ ఉన్న వారిపై కేసులు నమోదవుతాయి. వీటి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఏ వాహనమైనా పునర్ విక్రయం జరిగిన 14రోజుల్లోపు యాజమాన్య హక్కు బదలాయింపు పత్రాలను రవాణాశాఖలో అందజేసి నమోదు చేసుకునేందుకు సాఫ్ట్‌వేర్ రూపొందిస్తోంది.



వివరాలు 8లో...

సెల్‌కు.. సరుకుల సమాచారం

పేద ప్రజలకు ప్రభుత్వం సబ్సిడీ ధరలపై అందిస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీలో పౌర సరఫరాల శాఖ పారదర్శకతకు ప్రాధాన్యమిస్తోంది. చౌకధరల దుకాణాల్లో అక్రమాలను అరికట్టి.. సరుకులు పక్కదారి పట్టకుండా అనేక సంస్కరణలు చేపడుతోంది. ఇందులో భాగంగా కార్డుదారుడి సెల్‌కు సంక్షిప్త సమాచారం (ఎస్ఎంఎస్) అందించడానికి ఏర్పాట్లు చేస్తోంది.



వివరాలు 8లో...

నేరాల నివారణకు మూడోకన్ను

- రాచకొండ కమిషనర్ మహేశ్ భగవత్
- భద్రతలో దేశంలో తెలంగాణ సెకండ్
- చౌటుప్పల్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న భగవత్

20

సాదాబైనామా పట్టాలు ఇవ్వాలి

● రెవెన్యూ అధికారుల సమావేశంలో కలెక్టర్ అనితా రామచంద్రన్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

6

భయోత్పాతం



7

ప్రజలకు వైద్య సేవలందించి వ్యాధులను దూరం చేయాల్సిన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు లేని జబ్బులను అంటగట్టేలా వ్యవహరిస్తున్నాయి.

- ఇష్టారాజ్యంగా పడేస్తున్న వైనం
- నిబంధనలు పాటించని ఆస్పత్రులు
- పొంచి ఉన్న ప్రమాదం
- పట్టించుకోని కాలుష్య నియంత్రణ అధికారులు
- ఉమ్మడి జిల్లాలో 600 ఆస్పత్రులు

దృశ్యం..కోటి భావాల భాష్యం


●మలిసంధ్య కాంతి


●నల్లగొండలోని బ్రహ్మంగారిగుట్టపై ఇలా..

కరిగిపోని కాలాన్ని పదికాలాల పాటు ఒడిసినట్టి కళ్లముందు సాక్షాత్కరింప చేసేది ఫొటో. నిన్నటి జ్ఞాపకాలను రేపటికి సజీవంగా మిగిలిస్తుంది ఫొటో.. వేయి పదాలకు ఒక్క ఫొటో సమానం.. ఒకప్పుడు ఫొటో అంటే అదేదో గొప్పింటి వాళ్లకే అవకాశం దక్కేది. కానీ, నేటి సమాజంలో సెల్‌ఫోన్‌తో కూడా అరుదైన చిత్రాలను తీస్తున్నారు. ఒకప్పుడు కెమెరాలు.. స్టిల్ కెమెరాలతో వృత్తిగా ఎంచుకున్న వ్యక్తులకు మాత్రమే ఫొటోలు తీసే అవకాశం ఉండేది. కానీ నేడు ప్రతి పనికీ ఫొటో జతయ్యింది. మరిచిపోలేని మధుర జ్ఞాపకాలను పదిలంగా నిలిపేది కాలంతోపాటు మన ముందు కదిలిపోతున్న అపురూప దృశ్యాన్ని కళ్ల ముందు సాక్షాత్కరింప చేసేదే ఫొటో. ప్రాచీన కాలంలో కెమెరా అంటే ఒక చీకటి గదిలో వస్తువులపై కాంతిని ప్రసరింపచేసి దానిని చిత్రీకరించేవారు. నిత్య జీవితంలో ఫొటో ఓ ప్రత్యేకతను సంతరించుకుంటది. మనిషి పుట్టింది మొదలు చివరి వరకు అన్నింటా ఫొటోలే ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు, గుర్తింపు కార్డుల్లోనూ ఫొటోలే ప్రధానం. ఇంతటి ఘనత కలిగిన ఫొటోగ్రఫీకి ఓ ప్రత్యేక రోజుంది. ఆగస్టు 19ని ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా నిర్వహిస్తారు.

-భూదాన్‌పోచంపల్లి, రాజాపేట, తుర్కపల్లి

ఫొటో వీడియో గ్రాఫర్లపై జీఎస్టీ భారం



స్మార్ట్‌ఫోన్ల రాకతో ఫొటోగ్రాఫర్ల సరిస్థితి అధ్వానంగా తయారైంది. ఈ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది. అంతే కాకుండా అడ్డగోలుగా పెంచుతున్న షాపుల అద్దెలు, కరెంట్ చార్జీలతో సతమతమవుతున్న ఫొటో అండ్ వీడియో గ్రాఫర్లకు జీఎస్టీ ప్రభావంతో మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి.

-మహేశ్, ఫొటోగ్రాఫర్, మాధాపూర్



ఆత్మస్థైర్యంతో ముందుకు..

వైకల్యాన్ని అధిగమించి..ఫొటోగ్రఫీలో రాణిస్తూ..

రాజాపేట: ఆయన చేతిలో ఫొటోలకు ప్రాణం వస్తుంది. చక్కటి నైపుణ్యంతో ఫొటోలు తీయడం ఆయన వృత్తి. చిన్నప్పుడే పోలీయోతో అంగవైకల్యం కలిగినా ఆత్మస్థైర్యం దెబ్బతినలేదు. ఆత్మస్థైర్యంతో ఫొటోగ్రఫీ నేర్చుకొని ఉపాధి పొందుతున్నారు. వృత్తిలో ముందుకు సాగుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు రాజాపేట మండలం రఘునాథపూర్ గ్రామానికి చెందిన ఎలగందుల శ్రీను. మండలంలోని రఘునాథపూర్ గ్రామానికి చెందిన ఎలగందుల దత్తాద్రి-వజ్రమ్మలకు ఎడుగురు సంతానం. నలుగురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు. కాగా కుమారుల్లో మొదటి వాడైన ఎలగందుల శ్రీనివాస్ ఫొటోగ్రాఫర్‌గా రాణిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. శ్రీనివాస్ మూడో ఏటనే పోలియోకు గురై ఒక కాలును పోగొట్టుకొని వికలాంగుడిగా మారారు. అంగవైకల్యం ఉన్నా ఆత్మస్థైర్యంతో ఇంటర్మీడియట్ వరకు చదువు పూర్తి చేశారు. ఇంటర్‌లో ఉన్నప్పడే చదువుతో పాటు ఆలేరు పట్టణంలో డీటీపీ నేర్చుకున్నారు. ఆరు నెలలు హైద్రాబాద్‌లో డీటీపీ ఆపరేటర్‌గా స్టూడియోలో పని చేశారు. అప్పుడే ఫొటో షాప్‌తో పాటు ఫొటోగ్రాఫీ నేర్చుకున్నాడు. యాదగిరిగుట్ట రాజాపేట రఘునాథపూర్ గ్రామాల్లో ఫొటో స్టూడియోలను నిర్వహించారు. పెళ్లిళ్లు, శుభకార్యాలకు వెళ్లి ఫొటోలు తీస్తూ తన ప్రతిభను కనబరుస్తున్నారు. ఫొటో స్టూడియో నిర్వహిస్తూ ఉపాధి పొందుతున్నారు. ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీలో మరో ఇద్దరికి నేర్పిస్తూ ఉపాధిని అందిస్తున్నారు. ఫొటోగ్రఫీలో రాణిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు.




బ్యాంకులు రుణాలు అందిస్తే మరికొందరికి ఉపాధి చూపుతా

నేనెన్నడు అంగవైకల్యం ఉందని బాధపడలేదు. ఆత్మస్థైర్యంతో ఫొటోగ్రఫీని నేర్చుకున్నాను. బ్యాంకుల చుట్టూ రుణం కోసం తిరిగాను. అయినా బ్యాంకు అధికారులు కనికరించలేదు. స్వయంగా స్టూడియోను ఏర్పాటు చేసుకొని నాతో పాటు మరో ఇద్దరికి ఉపాధి కల్పిస్తున్నారు. బ్యాంకు అధికారులు, ప్రభుత్వం రుణాన్ని అందిస్తే మరికొందరికి ఫొటోగ్రఫీ, విడియో గ్రఫీ, ఫొటోషాప్ నేర్పిస్తాను.

-ఎలగందుల శ్రీను, ఫొటో గ్రాఫర్ రఘునాథపూర్


●యాదాద్రి కొండపై భానుడి భగభగలతో ఇలా...



●మర్కట దాహం


●ప్రకృతి సోయగాల నడుమ భువనగిరి ఖిల్లా


●భారమైనా..మోయాల్సిందే..

ఫొటోలు కలర్..జీవితం బ్లాక్ అండ్ వైట్

నాగార్జునసాగర్: నేటి మధురానూభూతులను, చరిత్రను రేపటి తరాలకు తెలియపరచడానికి అతి ముఖ్యమైన గుర్తు ఫొటోనే అనడంలో సందేహం లేదు. ఒకప్పుడు పెళ్లి, పేరంటం లాంటి ఇంట్లో చిన్న ఫంక్షన్ ఎదైనా సరే ఫొటో గ్రాఫర్‌ను పిలిచి తప్పని సరిగా ఫోటోలు తీయించుకునే వారు.అలా తీయించుకున్న ఫోటోలను అల్బమ్‌లో భద్రపరిచి పది కాలాల పాటు దాచుకునే వారు. నాడు పల్లెల్లో, పట్టణాల్లో ఉండే ఫొటో గ్రాఫర్‌లకు చేతి నిండా పని దోరికేది. దీంతో కుటుంబ గడవడానికి డబ్బులు దొరికేవి. కానీ నేడు స్మార్ట్ ఫోన్‌లతో ఫొటో గ్రాఫర్‌ల జీవితం ఫొటోలు కలర్, జీవితం బ్లాక్ అండ్ వైట్ అన్న చందంగా మారింది. స్మార్ట్ ఫోన్ల రాకతో ఫొటో గ్రాఫర్ల జీవితం దుర్భరంగా మారింది. ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్లలో ఫొటోలు తీయించుకుంటూ ల్యాబుల్లో కడిగించుకుంటున్నారు.


ఉద్యమాల ఖిల్లా నల్లగొండలో..

గదుల అద్దెలు కూడా వెళ్లడం లేదు



ఫొటో స్టూడియో కోసం అద్దెకు తీసుకున్న గదుల అద్దెలు కూడా చెల్లించలేక పోతున్నాం. అంతే కాకుండా నెలనెల కరెంటు బిల్లులు కట్టే పరిస్థితి కూడా లేదు. గిరాకీలు లేక దివాళా తీస్తున్నాం. దీంతో కుటంబం గడవటం కూడా కష్టంగా మారింది.

-ఎర్ర బోయిన సురేష్, ఫొటోగ్రాఫర్, హిల్‌కాలనీ

ప్రభుత్వం అర్థికంగా ఆదుకోవాలి



రాష్ట్ర ప్రభుత్వం ఫొటో గ్రాఫర్లను అర్థికంగా ఆదుకోవాలి. ఫొటో గ్రాఫర్ల పిల్లల చదువులకు కూడా అర్థిక సహాయం చేయాలి. ఫొటో గ్రాఫర్ల కుటంబాలకు హెల్త్ కార్డులను అందజేయాలి. ప్రభుత్వ కార్యక్రమాలను అన్నింటిని స్థానిక ఫొటో గ్రాఫర్లతో తీయించే ఏర్పాట్లు చేయాలి.

-ఏరుకొండ కనకరాజు, ఫొటోగ్రాఫర్, పైలాన్‌కాలనీ

టీడీఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో ర్యాగింగ్ ..

● జూనియర్ విద్యార్థిపై సీనియర్ల దాడి.

● దోషులను శిక్షించాలని బీజేవైఎం ధర్నా



గాయాలు చూపుతున్న గిరిధర్



ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కళాశాల ఎదుట బీజేవైఎం నాయకుల ధర్నా

బీబీనగర్: ర్యాగింగ్ పేరుతో జూనియర్ విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు దాడికి పాల్పడ్డారు. ఈసంఘటన మండల కేంద్రంలోని టీడీఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్లితే.. సరూర్ నగర్‌కు చెందిన గిరిధర్ అనే విద్యార్థి టీడీఆర్ కళాశాలలో డిప్లోమా ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కాగా తృతీయ సంవత్సరం చదువుతున్న సమీర్, నర్సింహగౌడ్, శశికాంత్ గౌడ్ అనే సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో గిరిధర్‌ను వేధిస్తున్నారు. గురువారం కళాశాల బస్సులో ఇంటికి వెళ్తుండగా గిరిధర్‌ను ముగ్గురు సీనియర్ విద్యార్థులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. దీంతో బాధిత విద్యార్థి ఎల్‌బీనగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న బీజేవైఎం నేతలు బాధిత విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి కళాశాల ఎదుట ఆందోళనకు దిగారు. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీంతో కళాశాల కరస్పాండెంట్ తీగల దినేష్ రెడ్డి ఘటనకు బాధ్యులైన విద్యార్థులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సురేశ్ కుమార్ విద్యార్థి తల్లిదండ్రులకు ఆందోళనకారులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కాగా గిరిధర్ అనే విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు వ్యక్తిగత కారణాలతో దాడి చేశారే తప్పా ర్యాగింగ్ కారణం కాదనే వాదన కళాశాల విద్యార్థుల నుంచి వ్యక్తమవుతుండటం గమనార్హం. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సురుకంటి రంగారెడ్డి, ఉపాధ్యక్షుడు పొట్ట నవీన్, నాయకులు ఎలుగల నరేందర్, రత్నపురం శ్రీశైలం, నరాల రాజు, పట్నం కపిల్, ఆముదాల మల్లేశం, వెంకట్ రెడ్డి, సాయి కుమార్, గణేశ్, రవి, ఆచారి, లింగం తదితరులు పాల్గొన్నారు.



ఆందోళనకారులతో చర్చలు జరుపుతున్న కళాశాల అధినేత దిలీప్ రెడ్డి, పోలీసులు

బలహీన వర్గాల ఆశాజ్యోతి పాపన్న



పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న అని గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు బుర్ర శ్రీనివాస్ అన్నారు. సర్వాయి పాపన్న 367వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ బహుజనులు ఐక్యంగా పోరాడి రాజ్యాధికారం సాధించినప్పుడే ఆయ నకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందన్నారు. రాచరిక పాలనకు వ్యతి రేకంగా బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి పోరాడిన తొలి తెలంగాణ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గనగాని నర్సింహ, ఆ సంఘం మండల అధ్యక్షుడు గనగాని శ్రీశైలం, గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బుర్ర యాదయ్య, నాయకులు అనంతుల దేవాంజీ, గనగాని నర్సింహ, సూదగాని పాండు, తండు సత్తయ్య, బత్తిని ధర్మయ్య, బీసు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు: మండలంలోని కోటమర్తి గ్రామంలో జైగౌడ ఉద్యమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు గూడ లింగస్వామి, జి.సోమయ్య, సిహెచ్.కృష్ణమూర్తి, మహేష్, శ్రీకాంత్, రాజు, సుమన్, వీరమల్లయ్య, అంజయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒక్క టీకాతో రెండు వ్యాధుల నివారణ

మోత్కూరు: ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరం అవుతాయని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ పి.మరియన్న అన్నారు. శుక్రవారం పాఠశాలలో వైద్య, ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు ఎంఆర్ టీకాను ప్రారంభించి మాట్లాడారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఈ టీకా ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పసల విజయ, రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహరెడ్డి, మోత్కూరుశాఖ కార్యదర్శి ఎస్ ఎన్.చారి, పిహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, చేపూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మూడోరోజుకు చేరిన తపాలా ఉద్యోగుల సమ్మె

మోత్కూరు: తపాలా ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరింది. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మోత్కూరు సబ్ పోస్టాఫీసు ఎదుట ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. కోటమర్తి టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాబు, నాయకులు వీరన్న, సాగర్, వెంకన్న, లక్ష్మీపతి తదితరులు వారి సమ్మెకు మద్దతు తెలిపారు. ధర్నాలో తపాలా ఉద్యోగులు ఎండి.మౌలానా, ఎ.నర్సయ్య, బి.ఉప్పలయ్య, వెంకటాచారి, నర్సింహ, రామచంద్రు, అనీఫ్, జనార్ధన్, మల్లయ్య పాల్గొన్నారు.

గిరిని జయించిన గిరిపుత్రులు



అరుణ్‌నాయక్, శ్రీకుమార్‌నాయక్‌లను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్

భువనగిరి టౌన్: ఆఫ్రికా ఖండంలోని 19,431 ఫీట్ల ఎత్తైన కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన పాట్లావత్ అరుణ్‌నాయక్, పొట్లిమా శ్రీ కుమార్‌నాయక్‌లను కళాశాల బృందం శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ కిలిమంజారో అధిరోహించి ఉమ్మడి జిల్లా ఖ్యాతిని దేశానికి చాటారన్నారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు ఉన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

ఒకే ఈతలో ఎనిమిది కుందేళ్లు పిల్లలు



ఒకే ఈతలో పుట్టిన 8 పిల్లలు

అడ్డగూడూరు: ఒకే ఈతలో కుందేలుకు ఎనిమిది పిల్లలు పుట్టాయి. మండలంలోని జానకిపురం గ్రామంలో ఓ రైతు ఇంట్లో పెంపుడు కుందేలు ఒకే ఈతలో ఎనిమిది పిల్లలను పెట్టింది. సాధారణంగా అడవి కుందేళ్లు ఒక ఈతలో ఒకటి లేదా రెండు పిల్లలు మాత్రమే పెడతాయి. పెంపుడు కుందేళ్లు ఒక ఈతలో ఐదారు పిల్లలు పెడతాయి. పెంపుడు కుందేలు ఒకే ఈతలో ఎనిమిది పిల్లలు పెట్టడంతో రైతు ఆనందం వ్యక్తం చేశాడు.

సారా రక్కసిని తరిమికొట్టాలి : ఎంపీపీ

యాదాద్రి రూరల్ : మహిళలు సారా రక్కసిని తరిమికొట్టి తమ కుటుంబాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ గడ్డమీది స్వప్న పిలుపునిచ్చారు. పట్టణంలోని బీసీ కాలనీలో నాటు సారా విక్రయ దారులకు ప్రభుత్వ పునరావాసంలో భాగంగా రూ.2లక్షలు రుణంతో ఏర్పాటు చేసిన అనంతుల ఆండాలు కిరాణ షాపును శుక్రవారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సీస కృష్ణగౌడ్, నాయకులు అంకం నర్సింహ, ఎక్సైజ్‌శాఖ పోలీస్‌బృందం పాల్గొన్నారు.





ఆత్మకూరులో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు

పారిశుధ్యాన్ని ప్రతిఒక్కరూ పాటించాలి

రాజాపేట : మండలంలోని రాజాపేట, పాముకుంట, దూదివెంకటాపూర్ గ్రామాల్లో శుక్రవారం పారిశుధ్య వారోత్సవాల ర్యాలీ తీశారు. పారిశుధ్యాన్ని ప్రతిఒక్కరూ పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఊట్కూరి భాగ్యలక్ష్మి, జెన్నపల్లి జ్యోతి, శ్యామకూర గోపాల్‌గౌడ్, ఎంపీపీ సత్యనారాయణ, నాయకులు అశోక్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

యాదాద్రి రూరల్ : పట్టణంలోని ప్రతీ వార్డులో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ గడ్డమీది స్వప్న, స్థానిక సర్పంచ్ బూడిద స్వామి కోరారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో శుక్రవారం ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అంటువ్యాధులు దరిచేరవన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సీస కృష్ణగౌడ్, వార్డు సభ్యుల ఫోరం మండల అధ్యక్షుడు కాటబత్తిని ఆంజనేయులు, పంచాయితీ ఈవో నరసింహారెడ్డి, వార్డు సభ్యులు, సికింద్రాబాద్ భవాన్స్ వివేకానంద కళాశాల ఎన్‌సీసీ బృందం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం హరితహారంలో భాగంగా స్థానిక ఆర్టీసీ డిపోలో మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో డీఎం కిషన్‌రావు, ఆర్టీసీ కార్మికులు, ప్రజాప్రతినిధులు, ఎన్‌సీసీ బృందం పాల్గొన్నారు.

ఆలేరు : పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా ఆలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం అవగాహన ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా సానిక ఇన్‌చార్జి సర్పంచ్ దాని సంతోష్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఈవో పీఆర్డీ వీరస్వామి, పంచాయతీ సెక్రటరీ వెంకటేష్, హెడ్మాస్టర్ ఎలిజెబెత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈవోపీఆర్‌డీ రాములునాయక్ సూచించారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ తీశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది కె.కిష్టయ్య, ఉపాధ్యాయులు రామస్వామి, శ్రవణ్‌కుమార్, శర్మ తదితరులు పాల్గొన్నారు.

కోరిన కోర్కెలు తీర్చే.. పలుగుల మైసమ్మ



వాసలమర్రి పలుగుల మైసమ్మ ఆలయం

(తుర్కపల్లి)


భక్తుల కోరిన కోర్కెలు తీర్చే ఆరాధ్యదైవంగా మండలంలోని వాసాలమర్రి పలుగుల మైసమమ తల్లి విరాజిల్లుతోంది. ఈ దేవాలయం అతి ప్రాచీనమైనది. దీనికో చరిత్ర ఉందని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు. వందల ఏళ్ల క్రితం ఓరుగల్లు జిల్లా పల్లెగుట్ట ప్రాంతం నుంచి పలుగుల సర్వన్న, కర్రయ్య, కన్నయ్య సోదరుల కుటుంబసభ్యులు భూతగాదాల కారణంగా ఇతర ప్రాంతానికి వలసవెళ్తూ మధ్యలో ఓరోజు ఒక ప్రాంతంలో రాత్రివేళ బస చేశారు. మరునటి రోజు తిరిగి వెళ్లేందుకు సన్నద్ధం కాగా వారి ఎడ్లబండ్లు ముందుకు కదలకుండా నిలిచిపోయాయి. వారి కుటుంబ సభ్యుల్లోని ఓ మహిళ శిగం ఊగుతూ 'నేను మీ వెంట వచ్చిన మైసమ్మ దేవతను నాకు ఈ ప్రాంతం బాగా నచ్చింది కావున నేను ఇక్కడే కొలువై ఉంటా.. మీరు కూడా ఇక్కడే స్థిరనివాసం ఏర్పరచుకొని నన్ను కొలవండి. మిమ్మలను చల్లగా చూస్తా' అని చెప్పిందట. దీంతో వారు అమ్మవారిని ప్రతిష్ఠించి ఆ ప్రాంతంలోని ఈశాన్య వైపున గల మర్రి చెట్టుకింద నివాసాలు ఏర్పరచుకొని అమ్మవారిని కొలుస్తూ జీవనం సాగించారని ఈ ప్రాంతవాసులు పేర్కొంటున్నారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం పేరు వాసాలమర్రి గ్రామంగా పిలువబడుతుంది. అమ్మవారు పలుగుల మైసమ్మ దేవతగా భక్తులచే కొలువబడుతుంది. ఈ పరంపరలో భాగంగా ప్రతీ సంవత్సరం శ్రావణమాసం రెండో వారంలో అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహిస్తారు. కొలిచిన వారికి కొంగు బంగారంగా అమ్మవారు పిలవబడుతుంది. ఈ దేవాలయ ప్రాంతంలో భక్తుల సౌకర్యార్థం సత్రాలు నిర్మించారు. వాసాలమర్రి మల్కాపూర్ గ్రామాల నుంచి ఆలయానికి వెళ్లడానికి రోడ్డు సౌకర్యం కల్పించారు.

మహిమ గల తల్లి..

పలుగుల మైసమ్మ తల్లిని మహిమ గల తల్లిగా పేర్కొంటూ ఈ ప్రాంతంలోని చెరువులు, కుంటలు, గుట్టలు తదితర వాటిని అమ్మవారి పేరుతో పిలవడం ఆనవాయితీ. అంతేకాకుండా భక్తులు, పిల్లలకు అమ్మవారి పేరు ప్రతిఫలించే విధంగా మా అనే అక్షరంతో మొదలయ్యే పేర్లు పెట్టుకుంటారు.

- ● ఆలయానికి వందల ఏళ్ల చరిత్ర
- ● నేటి నుంచి బోనాల ఉత్సవాలు

బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



ఈ నెల 19నుంచి ప్రారంభం కానున్న పలుగుల మైసమ్మ బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం బొడ్రాయి పూజా కార్యక్రమం, ఆదివారం ఉదయం 4గం. అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించి 11 గం. బోనాలు సమర్పిస్తారు. తదనంతరం వడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకుంటారు. బోనాల ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి.

- వి.మహేందర్, ఆలయ కమిటీ చైర్మన్

మోటార్ వైండింగ్ కార్మికులను ఆదుకోవాలి

బొమ్మలరామారం : గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న మోటార్ వైండింగ్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బోరెడ్డి రాములు కోరారు. లక్ష్మీనర్సింహ్మ స్వామి మోటార్ రీవైండింగ్ వర్కర్స్ యూనియన్ మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఎండిపోయే పంటలకు నీరందించే మోటార్లు రిపేర్ చేసి రైతులను ఆదుకుంటూ ఎప్పటికప్పుడు గ్రామాల్లో అందుబాటులో ఉంటున్న మోటార్ రీవైండింగ్ కార్మికులకు గుర్తింపునకు నోచుకోవట్లేదన్నారు. రైతులకు సేవలందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న మోటార్ రీవైండింగ్ కార్మికులను ప్రభుత్వం గుర్తించి 8లక్షల వరకు సబ్సిడీ రుణాలు అందించాలని, 10లక్షల వరకు ప్రమాద బీమా కల్పించాలని, ప్రభుత్వం అందించే పథకాలను వర్తింపజేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశం, మోటార్ రీవైండింగ్ కార్మిక సంఘం అధ్యక్షుడు తుమ్మల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి తుమ్మల ఉపేందర్, ఉపాధ్యక్షుడు గుజ్జ శ్రీను, నాయకులు మైలారం మహేందర్, గోపాల్, మురళి, భిక్షపతి, బేతాల చంద్రమౌళి పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న బోరెడ్డి రాములు

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలి

ఆలేరు : ప్రస్తుత వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని టీఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కందుల రామన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరులో శుక్రవారం జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ఆమోదింపజేసే విషయంలో కేంద్ర ప్రభుత్వం మాదిగలను మోసగిస్తోందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే బిల్లు ఆమోదిస్తామని మాట మర్చిందన్నారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ16, సొరకాయ10, టమాట50, చిక్కుడు40, క్యాప్సికం40, మిర్చి(సన్న)30, మిర్చి(దొడ్డు)40, క్యారెట్54, క్యాబేజీ16, బెండ24, దొండ16, చామగడ్డ32, బీర30, కాకర30, ఆలుగడ్డ18, వంకాయ36, బీట్‌రూట్32, గోకర32, బీన్స్56, ఉల్లిగడ్డలు తెల్లవి-32, ఎర్రవి-28.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మి - నక్షత్రం

సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



గుట్టలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ స్వప్న



ఆత్మకూర్(ఎం)లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

యాదాద్రి రూరల్ : రజాకార్ల, భూస్వాముల, జా గీర్దారుల మెడలు వంచి గౌడ కులస్తులకు అండగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎంపీపీ గడ్డమీది స్వప్న కోరారు. సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో భాగంగా గుట్టలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సీస కృష్ణగౌడ్, టీయూడబ్ల్యూజే 143 జిల్లా కార్యవర్గ సభ్యులు గుండపల్లి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ యువజన గోప, గౌడసంఘం ఆధ్వర్యంలో మండలంలోని పెద్దకందుకూర్ గ్రామంలో సర్వాయి పాపన్నగౌడ్ జయంత్యుత్సవాలు నిర్వహించారు.

రాజాపేట : అఖిలపక్షం ఆధ్వర్యంలో మండలంలోని రఘునాథపూర్, రాజాపేట గ్రామాల్లో శుక్రవారం సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ము ందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్వాయి పాపన్న చేసిన పోరాటాలను కొనియాడారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఊట్కూరి అశోక్‌గౌడ్, నెమిల మహేందర్‌గౌడ్, తిరుమలేష్, పెంటయ్య, సమ్మయ్య, మహేష్ పాల్గొన్నారు.

ఆలేరు : సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శప్రాయుడని రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పులిపలుపుల మహేష్ అన్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు రాజేష్, బాలరాజు, చంద్రమౌళి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం ఆయన విగ్రహానికి సర్వాయి పాపన్న ట్రస్టు సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వైస్ చైర్మన్ గనగాని మల్లేశం మాట్లాడుతూ దోపిడీకి వ్యతిరేకంగా మొఘల్ పాలకులపై పోరాడిన తెలంగాణ ముద్దుబిడ్డ పాపన్న అని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ వై.రాజు, నర్సింహ, స్వామి, మల్లయ్య, రమేష్, మల్లేశం, రాజు, కృష్ణ పాల్గొన్నారు.

మోటకొండూర్ : సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో గౌడ సంఘం నాయకులు శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి బహుజన రాజ్యాధికారం స్థాపించిన యోధుడు పాపన్నగౌడ్ అని కొనియాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బొలగాని జయరాములుగౌడ్, చంద్రయ్య, చంద్రమౌళి, పాల్గొన్నారు.

కృష్ణయ్యను కలిసిన జిల్లా నాయకులు

భువనగిరి టౌన్ : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్యను బీసీ సంఘం జిల్లా నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను ఆయనకు వివరించారు. బీసీలకు న్యాయం జరిగేలా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని, జిల్లా పర్యటనకు రావాలని కోరారు. ఆయన్ని కలిసిన వారిలో బీసీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు, మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రత్నపురం పద్మ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దుర్గపతి చంద్రమ్మ, రేష్మ, నర్సింహగౌడ్, రమేష్, మల్లేష్, కృష్ణ ఉన్నారు.



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న తండా వాసులు

చోకుల తండా సమస్యలు పరిష్కరించాలని ధర్నా

భువనగిరి కలెక్టరేట్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని చోకుల తండావాసులు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు రోజులుగా తాగునీరు రాక ఇబ్బందులు పడుతున్నా ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. తండాలోని రోడ్డుమార్గం సరిగా లేకపోవడం వల్ల మహిళలు, వృద్ధులు రోడ్లపైన వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. కలెక్టర్ స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో తండావాసులు లక్ష్మణ్, నరేందర్, డీప్లా నాయక్, నాగేందర్, మంగ, కవిత, సుశీల, రజిత పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన సెర్ప్ ఉద్యోగుల సమ్మె

భువనగిరి కలెక్టరేట్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెర్ప్ ఉద్యోగులు డీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారం మూడోరోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12ఏళ్లుగా ప్రభుత్వాలు తమ సేవలను వినియోగించుకుంటూ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ అనితారామచంద్రన్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అకౌంటెంట్ల కంప్యూటరేటర్ ఉద్యోగుల సంఘం నాయకులు స్వప్న, సంతోష్‌కుమార్, మౌనిక, భాగ్యలక్ష్మి, లత, జీవనజ్యోతి పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

భువనగిరి రూరల్ : సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి ఉత్సవాలను మండలంలోని కూనూరు గ్రామంలోని తాటివనంలో గీత కార్మికులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పాపన్న ఫ్లెక్సీకి పూలదండలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం డివిజన్ అధ్యక్షుడు అబ్బగాని వెంకట్‌గౌడ్, బి.శంకర్, శ్రీనివాస్, చంద్రయ్య, రాములు, చంద్రమౌళి, సంతోష్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండలంలోని బస్వాపురం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో నాయకులు దుర్గాపతి శ్రీనివాస్‌గౌడ్, ఎం.వెంకటయ్య, మైసయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

భువనగిరి టౌన్ : సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని భువనగిరి ఖిల్లాపై గల ఆయన విగ్రహానికి పలువురు నాయకులు శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నెల 27న భువనగిరి నుంచి పాపన్న స్వస్థలం అవుషాపురం వరకు 1000 కార్లతో ర్యాలీ నిర్వహిస్తున్నట్టు సర్వాయి పాపన్న ట్రస్టు రాష్ట్ర చైర్మన్ పంజాల జైహింద్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సుర్వి లావణ్య, గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి అతికం లక్ష్మీనారాయణగౌడ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జడల మల్లికార్జున్‌గౌడ్, డీఎల్ఎన్ గౌడ్, సూదగాని ఆంజనేయులు, దూసరి చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు

భువనగిరి టౌన్ : ఆయా రంగాల్లో నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని టాలెంట్ స్ప్రింట్ సంస్థ ప్రతినిధులు అభిజిత్, నితీష్ అన్నారు. తెలంగాణ అకాడమిక్ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (ట్రాస్క్), ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల సంయుక్తంగా శుక్రవారం భువనగిరిలో నిర్వహించిన సెమినార్‌లో వారు మాట్లాడారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు, ట్రాస్క్ జిల్లా కో ఆర్డినేటర్ సుధీర్, కళాశాల కో ఆర్డినేటర్ పి.బాల్‌రెడ్డి, లెక్చరర్లు , విద్యార్థులు పాల్గొన్నారు.

సదరం క్యాంపులో 33మందికి పరీక్షలు

భువనగిరి టౌన్ : పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో శుక్రవారం నిర్వహించిన సదరం క్యాంపులో 33మంది దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 45మంది శారీరక వికలాంగులు, 8మంది వినికిడి లోపం ఉన్న దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా మెడికల్ బోర్డు బృందం డాక్టర్ కరుణశ్రీ, డాక్టర్ రాజు పర్యవేక్షణలో వైద్య పరీక్షలు జరిగాయి.

కమీషన్ల కోసమే రీడిజైన్

- ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి
- పాత డిజైన్ ప్రకారం బస్వాపురం ప్రాజెక్టు నిర్మించాలి
- ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటాం
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అనిల్‌కుమార్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి రూరల్ : ప్రభుత్వం కమీషన్ల కోసమే ప్రాజెక్టులను రీడిజైన్ చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం నిర్మాణంలో భాగంగా మండలంలోని బస్వాపురం వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్టు కింద ముంపునకు గురవుతున్న బీఎన్.తిమ్మాపురం గ్రామాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తే ప్రజల కష్టాలు తెలుస్తాయని, అలాగాక ప్రాజెక్టుకు సంబంధం లేని రాయిగిరిలో చేపట్టడం సరికాదన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూపొందించిన 0.8టీఎంసీ సామర్థ్యాన్ని 11.39 టీఎంసీలకు పెంచడంతో రైతులు భూములు, ఇళ్లు, కోల్పోయి నిరాశ్రయులవుతారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ కఠిన నిర్ణయాల వల్ల రైతుల్లో తీవ్రమైన వ్యతిరేకత వస్తుందన్నారు. ప్రభుత్వ మొండివైఖరి, నియంతృత్వ పోకడలు మాని ప్రజాబీష్టం మేరకు పాత డిజైన్ ప్రకారం బస్వాపురం ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించేంత వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని, లేనిచో నిర్వాసితులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు రావుల నందు, మండల అధ్యక్షుడు కోట పెద్దస్వామి, జిల్లా, మండల నాయకులు చిక్కుల వెంకటేష్, ఎడమ బాలకృష్ణ, బీసుకుంట్ల సత్యనారాయణ, సాబాన్‌కార్ వెంకటేష్, జి.వెంకటేష్, ఎస్.శివకుమార్, మత్స్య నర్సింహగౌడ్, జె.మల్లేశం, నక్కల ఆదినారాయణ, బెండ శ్రీకాంత్, ఎస్.యాదగిరి, ప్రవీణ్, చందు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా : పైళ్ల

బీబీనగర్ : ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బీబీనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్‌ను శుక్రవారం ఆయన యువ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జిట్టా బాలకృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర ప్రముఖమైందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడంలో, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియాదే ప్రధాన పాత్ర అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ సందిగారి బస్వయ్య, ఎంపీపీ గోలి ప్రణీత, వైస్ ఎంపీపీ లింగయ్యగౌడ్, సర్పంచ్ పంజాల స్వరూపారాణి, రామాంజనేయులుగౌడ్, సింగిల్ విండో చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, టీడీపీ, కాంగ్రెస్, టీఆర్ఎస్, సీపీఎం మండల అధ్యక్షులు జంగారెడ్డి, శ్యాంగౌడ్, అశోక్, స్థానిక ఎంపీటీసీలు వెంకటేష్‌గౌడ్, రవికుమార్, నాయకులు పింగల్‌రెడ్డి, రామాంజనేయులుగౌడ్, సుధాకర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులు

కొనసాగుతున్న తపాల ఉద్యోగుల సమ్మె

భువనగిరి టౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలంటూ గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. మూడోరోజు శుక్రవారం సైతం విధులను బహిష్కరించి భువనగిరిలోని ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సమస్యలు పరిష్కారమయ్యేవరకు సమ్మెను విరమించేది లేదని గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం నల్లగొండ పోస్టల్ డివిజన్ అధ్యక్షుడు బి.లక్ష్మీనారాయణ అన్నారు. కార్యక్రమంలో సత్తయ్య, మహేందర్, లింగం, నర్సయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీజేపీ ఎస్సీ మోర్చా సమావేశం

భువనగిరి టౌన్ : బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం గుట్టలో శనివారం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు రావుల సత్తయ్య తెలిపారు. సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.



ఖిల్లాను సందర్శించిన గుజరాతీయులు

భువనగిరి టౌన్ : చారిత్రాత్మక భువనగిరి ఖిల్లాను గుజరాత్ రాష్ట్రానికి చెందిన పర్యాటకులు శుక్రవారం సందర్శించారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన 30మందితో కూడిన బృందం ఖిల్లా విశేషాలను స్వయంగా వీక్షించేందుకు సందర్శించారు. కోట గోడ నిర్మాణం అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఖిల్లా చరిత్రను అడిగి తెలుసుకున్నారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 19-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ

ఇండేన్ ఆగస్టు16 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 20, సొరకాయ14, టమాట48, చిక్కుడు36, క్యాప్సికం42, గోకరకాయ24, మిర్చి (లావు)28, మిర్చి (సన్న)28, క్యారెట్50, క్యాబేజీ15, బిన్నీస్32, బెండకాయ20, దొండకాయ22, పొట్లకాయ16, చామగడ్డ28, కాకరకాయ20, బీరకాయ14, ఆలుగడ్డ16, ఉల్లిగడ్డ35, కీర18, ఉల్లిపొరక14, వంకాయ18.

(భువనగిరి రూరల్)

శాకంబరి అలంకరణలో భువనేశ్వరిదేవి





పండ్లు, కూరగాయల అలంకరణలో భువనేశ్వరిమాత, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు

భువనగిరి టౌన్ : శ్రావణ శుక్రవారం పూజలను పట్టణంలో భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పచ్చలకట్ట సోమేశ్వరాలయంలోని భువనేశ్వరిదేవి అమ్మవారిని కూరగాయలు, పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు, సామూహిక వ్రతాలు, కుంకుమార్చనలు ఆచరించారు. ఈ సందర్భంగా నారాయణ నందగిరి పీఠాధిపతి మళయాల స్వామి శ్రావణమాస విశిష్టతను వివరించారు. హిందువులందరూ నిత్య పూజలు చేయాలని, ఆలయాలను సందర్శించాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ, శ్రీ లక్ష్మీనారాయణ గుప్త, కౌన్సిలర్ మాయ దశరథ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీ సంతోషీమాత, శ్రీ కన్యకాపరమేశ్వరి, శ్రీ లక్ష్మీనారాయణ, అంజనాద్రి, శ్రీ సీతారామాంజనేయ, సాయిబాబా, అయ్యప్పస్వామి తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సినిమాలు

భువనగిరి

ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి - దర్శకుడు
కేజేఆర్- గౌతమ్‌నంద

హరితహారానికి.. అడ్డంకులు

● వ్యవసాయ పనులతో ఉపాధి కూలీల కొరత ● జిల్లాలో లక్ష్యం 1.32కోట్లు.. నాటింది 47లక్షలు
● లక్ష్యాలను అధిగమించేందుకు జిల్లా యంత్రాంగం ముమ్మర యత్నాలు



భువనగిరి మండలం రాయిగిరిలో హరితహారం(ఫైల్)

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

అటవీ విస్తీర్ణం అతి తక్కువగా గల జిల్లాలో పచ్చదనం అభివృద్ధిలో భాగంగా తెలంగాణకు హరితహారం విజయవంతానికి జిల్లా అధికార యంత్రాంగం పట్టుదలతో ఉన్నా వ్యవసాయ ప నులతో ఉపాధి కూలీల కొరత.. వర్షాల విరామం ఆటంకంగా మారింది. జిల్లాలో 1.32కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పె ట్టుకోగా.. ఇప్పటి వరకు 47లక్షల మొక్కలు నాటారు. జూలై12 ప్రారంభించిన హరితహారం కార్యక్రమం అనుకున్నంత ముం దుకు సాగకపోవడంతో కలెక్టర్ సమీక్షలు జరిపి లక్ష్యాన్ని అధిగమించడడానికి కార్యోన్ముకులను చేశారు. ఆగస్టు చివరి వరకు ప్రత్యేక హరితహారం పూర్తి చేయడానికి సన్నాహాలు ముమ్మరం చేశారు.

ప్రతీ పంచాయతీకి 40వేల మొక్కలు

హరితహారం కార్యక్రమంలో గతేడాది అనుభవాల దృష్ట్యా పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించారు. జిల్లాలోని కొత్త మండలాలు మినహా 14మండలాల్లోని 331గ్రామ పంచాయతీలకు ప్రతీ పంచాయతీకి 40వేల మొక్కల చొప్పున లక్ష్యాన్ని నిర్దేశించారు. అదేవిధంగా జిల్లాలోని వివిధ శాఖలకు ప్రత్యేకంగా గ్రీన్‌డేలను ప్రకటించి.. ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని కార్యక్రమం రూపొందించారు. అయితే ఈ కార్యక్రమాన్ని ఆయా శాఖలు సీరియస్‌గా అమలు చేయట్లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రామస్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాల్సి ఉన్నా క్షేత్రస్థాయిలో ఆటంకాలతో మొక్కలు నాటే కార్యక్రమం మందకోడిగా సాగుతోంది. హరితహారం కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభించి దాదాపు 46రోజులైనా జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 47లక్షల మొక్కలు మాత్రమే నాటారు. లక్ష్యం అధిగమించడానికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని రెట్టింపు వేగంగా అమలు చేస్తే తప్ప లక్ష్యాన్ని అధిగమించే పరిస్థితులు కనిపించట్లేదని అధికారులు అంటున్నారు.

వ్యవసాయ పనులతో.. ఉపాధి కూలీల కొరత..

జిల్లాలో హరితహారం ఊపందుకోకపోవడానికి ప్రధాన ఆటంకం ఉపాధి కూలీల కొరత.. మొక్కలు నాటడానికి అవసరమైన గుంతలు తీయడం.. మొక్కలు నాటడానికి ఉపాధి కూలీలు అందుబాటులో ఉండటం లేదని తెలుస్తోంది. వర్షాలు కురిసినపుడే మొక్కలు నాటడానికి అనువుగా ఉంటుంది. అయి తే అప్పుడే వ్యవసాయ పనులుగా జోరుగా ఉండటంతో గ్రా మాల్లో ఉపాధి కూలీలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవ ుతున్నారు. దీంతో కొన్ని గ్రామాల్లో గుంతలు తీయడం జాప్యం జరుగుతుండగా.. మరికొన్ని గ్రామాల్లో మొక్కలు నాటడానికి గుంతలు సిద్ధంగా ఉన్నా.. మొక్కలు నాటడానికి కూలీలు సిద్ధంగా ఉండకపోవడం కూడ కారణంగా భావిస్తున్నారు. ఓవైపు వర్షాలు పడినపుడు ఉపాధి కూలీల కొరతతో మొక్కల నాటే కార్యక్రమం మందగించగా.. జూలై మాసం రెండోవారం నుంచి దాదాపు 20రోజుల పాటు వర్షాలు విరామం ఇవ్వడంతో భూమిలో పదను లేక మొక్కలు నాటే కార్యక్రమం మందగించింది. దీంతో జిల్లాలో జూలై 12 నుంచి శుక్రవారం వరకు 47లక్షల మొక్కలు మాత్రమే నాటారు. అధికారిక లెక్కల ప్రకారం ఆగస్టు 16వ తేదీవరకు జిల్లాలోని 331 గ్రామ పంచాయతీల్లో 38లక్షల 60వేల 498 మొక్కలు నాటినట్టుగా తెలుస్తోంది.

సమీక్షలు.. సమావేశాలు..

జిల్లాలో హరితహారం లక్ష్యం అధిగమించడానికి జిల్లా యంత్రాంగం ముమ్మరంగా ప్రయత్నిస్తోంది. కలెక్టర్ అనితా రామచంద్రన్ ప్రత్యేక శ్రద్ధతో అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాలతో పాటు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారు. హరిత హారం వేగవంతం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న శాఖలను ఉపేక్షించేది లేదని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కల్లు గీత సొ సైటీలు, చెరువు కట్టలు, రహదారుల వెంట మొక్కలు నాటించాలని ఒత్తిడి పెంచుతున్నారు. సొసైటీ భూముల్లో ఈత మొ క్కలు నాటకపోతే సొసైటీలకు భూముల కేటాయింపులను ర ద్దు చేయడానికి వెనక్కిపోయేది లేదని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

జిల్లాలో మండలాల వారీగా హరితహారం..

జిల్లాలో ప్రతీ పంచాయతీకి 40వేల మొక్కలు నాటడం లక్ష్యం నిర్ణయించారు. మండలంలోని పంచాయతీల సంఖ్య ఆధారంగా మండలానికి టార్గెట్ నిర్ణయించారు. ఆగస్టు 16వ తేదీ వరకు జిల్లాలోని విభజనకు ముందు గల 14 మండలాల లక్ష్యం.. 1,32,40,000లకు నాటిన మొక్కలు 38,60,498.

మండలం	లక్ష్యం	నాటిన మొక్కలు
ఆలేరు	7,20,000	3,57,265
ఆత్మకూర్	10,80,000	2,78,110
భువనగిరి	14,00,000	3,63,841
బీబీనగర్	10,80,000	2,50,864
బి. రామారం	10,00,000	2,12,261
చౌటుప్పల్	10,00,000	2,37,622
తుర్కపల్లి	9,20,000	3,10,132
మోత్కూరు	11,20,000	4,30,664
నారాయణపూర్	5,60,000	1,62,165
పోచంపల్లి	8,40,000	1,68,672
రాజాపేట	7,60,000	2,16,047
రామన్నపేట	8,00,000	2,96,420
వలిగొండ	11,60,000	2,33,980
యాదగిరిగుట్ట	8,00,000	3,42,495
మొత్తం	**1,32,40,000**	**8,60,498**

నిర్లిప్తత విడనాడి.. లక్ష్యాలను అధిగమించాలి

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి : ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం తెలంగాణకు హరితహారం కార్యక్రమం విజయవంతానికి అధికారులు నిర్లిప్తత వీడి లక్ష్యాలను అధిగమించాలని కలెక్టర్ అనితా రామచంద్రన్ ఆదేశించారు. మూడో విడత హరిత హారంపై జిల్లా అధికారులు, మండల పరిషత్ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఈ ఏడాది 1.32 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యానికి ఇప్పటివరకు 47 లక్షల మొక్కలు నాటినట్టుగా ప్రకటించారు. వివిధ శాఖల అధికారులు తమంతట తామే లక్ష్యాలను పెట్టుకుని, వాటిని సాధించకపోతే ఎలా అని ప్రశ్నించారు. నాటిన మొక్కలు అన్నింటికి జీయో ట్యాంగింగ్ పూర్తి చేసి నూరు శాతం రక్షించాలని కోరారు. ఎక్సైజ్ శాఖ నిర్లిప్తత వీడి మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కల్లుగీత సొసైటీల్లో విధిగా ఈత మొక్కలు పెంచాలని, మొక్కలు నాటక పోతే అవసరమైతే సొసైటీల భూముల కేటాయింపులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకంలో రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటించాలని, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, ఇరిగేషన్ అధికారులు హరితహారంలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఉపాధి హామీలో యంత్రాలు వినియోగించి గుంతలు తీస్తే చెల్లింపులు నిలిపివేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు వారం, వారం సమీక్షలు జరిపి మొక్కలు నాటే కార్యక్రమం లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎస్.వెంకట్రావ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ క్రష్ణప్రియ, వివిధ శాఖల ఇంజనీర్లు పాల్గొన్నారు.

సాదాబైనామా లబ్ధిదారులకు పట్టాలు జారీ చేయాలి



యాదాద్రి, ఆంధ్రజ్యోతి : సాదాబైనామాలో ధరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు జారీ చేసి, వెంటనే ఆన్‌లైన్ నమోదు చేయాలని కలెక్టర్ అనితారామచంద్రన్ ఆదేశించారు. శుక్రవారం ఆమె కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆలేరు, యాదగిరిగుట్ట, రాజాపేట, బీబీనగర్, బొమ్మల రామారం తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్లతో సమావేశమై సాదాబైనామాల అమలు పురోగతిని, రెవెన్యూ రికార్డుల సవరణ తీరును సమీక్షించారు. సాదాబైనామా అమలులో ఇతర జిల్లాలు మంచి ప్రగతి సాధించాయని, మన జిల్లా వెనుకబడిందని వెంటనే వేగవంతం చేయాలని ఆదేశించారు. మరణించిన పట్టాదారులను గుర్తించి వారి వారసులకు ఫౌతి అమలు చేయాలని కోరారు. ప్రతి పట్టాదారు 1బి ఆన్‌లైన్ నమోదు చేయాలన్నారు. సమావేశంలో జేసీ రవినాయక్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.


పర్యావరణ శాస్త్రవేత్తలతో సమావేశం

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జిల్లాలోని బస్వాపూర్, గందమళ్ల, రిజర్వాయర్ల నిర్మాణం, కాల్వల అంశాలపై పర్యావరణ పరిరక్షణ ట్రైనింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్తలతో శుక్రవారం కలెక్టర్ అనితా రామచంద్రన్ సమావేశమయ్యారు. ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు, కాల్వలు, రిజర్వాయర్ల నిర్మాణం, భూసేకరణ వంటి అంశాలను చర్చించారు. ఈ నెల 22న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంతో పాటు భూసేకరణ విస్తీర్ణం, రిజర్వాయర్ల నిర్మాణంతో అదనంగా సాగులోకి వచ్చే ఆయకట్టుపై సమీక్షించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

భువనగిరి రూరల్ : వర్షాల వల్ల అపరిశుభ్రత ఏర్పడి అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదముందని, ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ అనితారామచంద్రన్ సూచించారు. ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా మండలంలోని రాయిగిరి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కలుషిత నీరు, అపరిశుభ్రత పరిసరాలతో ప్రబలే అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ ఎస్.వెంకట్రావ్, ఇన్‌చార్జి ఎంపీడీవో మగ్బుల్, సర్పంచ్ బి.విమల, ఎంపీటీసీ కె.బాలమణి, డీఆర్‌డీఏ ఏపీవో జి.లింగయ్య, మాజీ ఎంపీటీసీ పి.హన్మంత్‌నాయక్, ఉప సర్పంచ్ ఎస్.నర్సింహగౌడ్, వార్డు సభ్యులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యురాళ్లు పాల్గొన్నారు. అదేవిధంగా హరితహారంలో భాగంగా కలెక్టర్ మొక్కలు నాటారు.

మినీ లోకం



మంచి మాట

మౌనంగా ఉండడం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడం.



● చెగువేరా



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రియాంక ఆలె

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వ ఉద్యోగులు పట్టుదలతో పనిచేయాలని అందుకు ఈ-లెర్నింగ్ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని ట్రైనీ ఐఏఎస్ ప్రియాంక ఆలె అన్నారు. కేంద్ర ప్రభుత్వ సిబ్బంది మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే మండలస్థాయి జిల్లా అధికారులకు మండల పరిధిలోని జలాల్‌పూర్ గ్రామంలోని స్వామిరామానంద తీర్థ గ్రామీణ సంస్థలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి శుక్రవారం ఆమె హాజరై మాట్లాడారు. శిక్షణకు హర్యానా, మహారాష్ట్ర, తమిళనాడు, అసోం, పశ్చిమబెంగాల్, తెలంగాణ రాష్ట్రాలను ఎంపికయ్యాయన్నారు. మారుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో అధికారులు మారుతూ నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జి ల్లా ముఖ్య ప్రణాళికాధికారి డాక్టర్ ఎం. సురేందర్, వ్యవసాయశాఖ ఏడీ హరినాథ్‌బాబు, ఎస్‌వో మల్లేశ్వరి, డీటీవో సురేష్, ఎస్ఆర్‌టీఆర్ఐ అసోసియేట్ ప్రొఫెసర్ హనుమంతరావు, ఎంపీపీలు, తహసీల్దా ర్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, వ్యవసాయాధికారులు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్స్, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్, తదితర అధికారులు పాల్గొన్నారు.

వ్యాపార దుకాణాల్లో తనిఖీ

మోటకొండూర్ : మండల కేంద్రంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న పలు పత్తి కాంటాలు, జనరల్ స్టోర్స్‌లో జిల్లా తనికలు, కొలతల అధికారి శ్రీనివాసులు శుక్రవారం ఆకస్మింగా తనిఖీ చేశారు. వ్యాపారులు తునికల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

(కలెక్టరేట్, సూర్యాపేట)

ప్రజలకు వైద్య సేవలందించి వ్యాధులను దూరం చేయాల్సిన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు లేని జబ్బులను అంటగట్టేలా వ్యవహరిస్తున్నాయి. ఆస్పత్రుల్లో వినియోగించి పడేసిన వస్తులు, ఇతర వ్యర్థాలను నిబంధనల మేరకు నిర్వీర్యం(డిస్పోజ్) చేయాల్సి ఉంటుంది. అయితే చాలా ఆస్పత్రులు దీన్ని పట్టించుకోకుండా వ్యర్థాలను ఇష్టంవచ్చినట్టుగా బయట పడేస్తున్నాయి. దీంతో ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుంది. వీటిని నియంత్రించాల్సిన కాలుష్య నియంత్రణ (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తుండటంతో ఆస్పత్రుల ఇష్టారాజ్యమైంది.



భయో వ్యర్థాలు

ఇష్టారాజ్యంగా పడేస్తున్న వైనం

నిబంధనలు పాటించని ఆస్పత్రులు

పొంచి ఉన్న ప్రమాదం

పట్టించుకోని కాలుష్య నియంత్రణ అధికారులు

ఉమ్మడి జిల్లాలో 600 ఆస్పత్రులు

వ్యర్థాలను అప్పగిస్తున్నది 250 ఆస్పత్రులే...

ఉమ్మడి జిల్లాలో 600 ప్రైవేటు ఆస్పత్రులు

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వద్ద 600 ప్రైవేటు ఆస్పత్రులు నమోదు చేసుకున్నాయి. కానీ, వీటిలో కేవలం 250 ఆస్పత్రులు మాత్రమే నిబంధనల మేరకు బయోమెడికల్ వ్యర్థాలను ప్రభుత్వం కేటాయించిన ఏజెన్సీకి అప్పగిస్తున్నాయి. మిగతా ఆస్పత్రులు ప్రమాదకర వ్యర్థాలను బయట పడేస్తున్నాయి. నిత్యం వంద ఓపీ ఉన్న ఆస్పత్రులు, శస్త్ర చికిత్సలు, ప్రసూతులు జరిగే ఆస్పత్రులు సైతం వ్యర్థాలను ఏజెన్సీకి అప్పగించడం లేదు. వాటిని బయట పడేస్తుండటంతో కొన్ని సందర్భాల్లో మున్సిపాలిటీ స్బిబంది, చెత్త ఏరేవారు సేకరిస్తున్నారు.

వ్యర్థాలతో ఎంతో ప్రమాదం

ఆస్పత్రుల్లోని వ్యర్థాలతో పలు ప్రమాదకర రోగాలు వ్యాపించే అవకాశం ఉంది. శస్త్రచికిత్సలు, ప్రమాదకర వ్యాధులున్న వారికి వైద్య సేవలు అందించాక బయోమెడికల్ వస్తువులను బయట పడేస్తుండటంతో పరిసరాలు కలుషితమయ్యే అవకాశముంది. దీంతో గుర్తించలేని వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఎక్కువ. ప్రధానంగా సిరంజీలు, నీడిల్స్, గ్లూకోజ్ బాటిళ్లు, రక్తం, మాయ, కాటన్, శరీర అవయవాలు, ఇతర వ్యర్థాలను జాగ్రత్తగా భద్రపరిచి వాటిని నిర్వీర్యం చేసే ఏజెన్సీకి అప్పగించాలి. అదే విధంగా ఆస్పత్రిలో వ్యర్థాలను 48గంటల కంటే ఎక్కువ సమయం ఉంచకూడదు. ఆలోపే వాటిని డిస్పోజ్ చేయాల్సి ఉంటుంది.



ఓ ఏజెన్సీకి సేకరణ బాధ్యత

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లోని వ్యర్థాలను సేకరించి వాటిని నిర్వీర్యం చేసే బాధ్యతను ఓ ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించారు. సదరు ఏజెన్సీ నిత్యం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి అక్కడ నిల్వ చేసిన వ్యర్థాలను సేకరించి భువనగిరి సమీపంలోని పరిశ్రమలో డిస్పోజ్ చేస్తుంది. అయితే ఆస్పత్రుల నుంచి వచ్చే బయోమెడికల్ వ్యర్థాలను సేకరించినందుకు 20 పడకల ఆస్పత్రి అయితే నెలకు రూ.3వేలు, 30 పడకలైతే రూ.4500, 50 పడకలైతే రూ.7500, వంద పడకల ఆస్పత్రి అయితే రూ.15వేలు సదరు ఏజెన్సీకి చెల్లించాల్సి ఉంటుంది. అదే విధంగా వ్యర్థాల ఆస్పత్రులు నిల్వ చేసేందుకు ఏజెన్సీ ప్రత్యేక కవర్లు అందిస్తుంది. వాటికి సైజును బట్టి సంబంధిత ఆస్పత్రి యాజమాన్యాలే కవర్ డబ్బులు సైతం చెల్లించాల్సి ఉంటుంది. కానీ, జిల్లాలోని పలు ఆస్పత్రుల యాజమాన్యాలు నిబంధనలు పాటించకుండా డబ్బులు ఖర్చవుతాయనే భావనతో ఇష్టారాజ్యంగా బయటపడేస్తున్నాయి. వాటిని మున్సిపాలిటీ సిబ్బంది తీసుకెళ్తున్న ఘటనలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నిత్యం చోటుచేసుకుంటున్నాయి.

ప్రభుత్వ ఆస్పత్రులు కూడా...

ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా బయోమెడికల్ వ్యర్థాలు నిర్వీర్యానికి నోచుకోవడం లేదు. అవి కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. సంబంధిత ఏజెన్సీకి ఉమ్మడి జిల్లాలో కేవలం 12 ఆస్పత్రులు మాత్రమే వ్యర్థాలు అందిస్తున్నాయి. అందులో నల్లగొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, భువనగిరి, కోదాడ, హుజూర్‌నగర్, రామన్నపేట, దేవరకొండ, చౌటుప్పల్, నకిరేకల్, నాగార్జునసాగర్, ఆలేరు ఆస్పత్రులు మాత్రమే వ్యర్థాలు అందిస్తున్నాయి. మిగతా ఆస్పత్రులు బయోమెడికల్ వ్యర్థాలను బయటపడేస్తున్నాయి.

పట్టించుకోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు

ఆస్పత్రులు వ్యర్థాలను బయట పడేస్తుండటంతో పరిసరాలు కలుషితమయ్యే ప్రమాదంతోపాటు ప్రజలు రోగాల బారిన పడే అవకాశముంటుంది. దాన్ని నియంత్రించాల్సిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. జిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి 600 ఆస్పత్రులు ఆనుమతులు పొందగా, కేవలం 250 ఆస్పత్రులు మాత్రమే బయోమెడికల్ వ్యర్థాలను నిబంధనల మేరకు ఏజెన్సీకి అప్పగిస్తున్నాయి. మిగతా ఆస్పత్రులు నిబంధనలు పాటించడం లేదు. అయినప్పటికీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. దీన్ని పలుమార్లు సంబంధిత ఏజెన్సీ నిర్వాహకులకు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని తెలిసింది.

అమలుకు నోచని బార్ కోడింగ్



ఆస్పత్రుల్లోని బయోమెడికల్ వ్యర్థాలను సేకరించేందుకు బార్ కోడింగ్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం 2016లో జీవో జారీ చేసింది. కానీ, నేటికీ ఈ విధానం జిల్లాలో అమలు కావడం లేదు. బార్‌కోడింగ్ విధానంలో బయెమెడికల్ వ్యర్థాలను సేకరించేందుకు రంగుల సంచులు అందిస్తారు. ప్రతీ సంచికి సంబంధిత ఏజెన్సీ ఒక బార్‌కోడ్ కేటాయిస్తుంది. వ్యర్థాలను సేకరించే సమయంలో ఆ బార్‌కోడ్‌ను ఆస్పత్రిలో స్కాన్ చేస్తారు. ప్రతి ఆస్పత్రిలో అందుకు బార్‌కోడ్ స్కానర్ ఏర్పాటు చేయాల్సి ఉంది. దాన్ని ఒక కామన్ సర్వర్‌కు అనుసంధానిస్తారు. వ్యర్థాలను సేకరించే సమయం, సేకరించాక బార్‌కోడ్‌ను స్కాన్ చేయాల్సి ఉంటుంది. దీంతో వ్యర్థాల సేకరణను పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. కాగా, దీన్ని కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం గతంలోనే ఆదేశాలు జారీ చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు.

భూం.. ఢాం!

- పడిపోయిన రియల్ వ్యాపారం
- స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖపై ప్రభావం
- తగ్గిన ఆస్తుల క్రయ, విక్రయాలు
- భూములు, స్థిరాస్తుల ధరల్లో వ్యత్యాసం
- విభజన తర్వాత పరిస్థితి మరీ దారుణం
- ప్రభుత్వానికి ఆదాయానికి గండి

(నల్లగొండ)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రియల్ వ్యాపారం గణనీయంగా పడిపోయింది. ఆస్తుల క్రయ, విక్రయాలు తగ్గాయి. ధరల్లో తరచూ వ్యత్యాసంతో ఈ పరిస్థితులు తలెత్తాయి. కొనుగోలు చేసిన మొత్తం కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో భూముల విక్రయానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం పడిపోయింది. జిల్లాల విభజన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది. జిల్లాల విభజన తర్వాత రియల్టీ ఊపందుకుంటుందని భావించినప్పటికీ మందకొడిగానే సాగుతోంది. ఉమ్మడి జిల్లాలో 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. అందులో నాలుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో కొంత ఆదాయం ఉండగా, మిగతా 11 కార్యాలయాల్లో పూర్తిగా మందగించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూలై నెలాఖరు వరకు రూ.86.14కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా, కేవలం రూ.64.21కోట్లు మాత్రమే సమకూరాయి.



లక్ష్యంపై మల్లగుల్లాలు

ఉమ్మడి జిల్లాలో 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.246.13కోట్ల ఆదాయాన్ని రిజిస్ట్రేషన్ల శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. దీన్ని అధిగమించే పరిస్థితులు ప్రస్తుతం లేవు. బీబీనగర్, భువనగిరి, చౌటుప్పల్, మిర్యాలగూడ, చండూరు ప్రాంతాల్లో కూడా ఆదాయం అంతగా సమకూరలేదు. ఈ ప్రాంతాల్లో రియల్ వ్యాపారం గతంలో భారీగా జరిగింది. అదేవిధంగా యాదగిరిగుట్ట, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కూడా అంతగా ఆదాయం లేదు. దేవరకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పరిధిలో 102 శాతం, హుజూర్‌నగర్‌లో 109 శాతం, నిడమనూరులో 104 శాతం, రామన్నపేటలో 142 శాతం ఆదాయం సమకూరడటం కొంత మేర ఊరట కలిగించే అంశం. బీబీనగర్‌లో రూ.6.13కోట్ల లక్ష్యానికి రూ.4.50కోట్లు వచ్చాయి. భువనగిరి పరిధిలో రూ.10.57 కోట్లకు రూ.6.31 కోట్లు, చౌటుప్పల్‌లో రూ.4.41 కోట్లకు రూ.3.09కోట్లు, నల్లగొండలో రూ.12.49 కోట్లకు రూ.7.45 కోట్ల ఆదాయం సమకూరింది. ప్రభుత్వం యాదాద్రిలో భారీగా అభివృద్ధి పనులు చేపడుతుండగా, అక్కడా రియల్ వ్యాపారం ఊపందుకో లేదు. యాదగిరిగుట్టలో రూ.11.48 కోట్లకు రూ.7.95 కోట్లు మాత్రమే వచ్చాయి. మిర్యాలగూడ సబ్ రిజిస్ట్రార్ పరిధిలో రూ.6.91కోట్లకు రూ.3.68 కోట్లు, సూర్యాపేటలో రూ.9.90 కోట్లకు రూ.8.52కోట్లు, కోదాడలో రూ.5.38 కోట్లకు రూ.5.27 కోట్లు మాత్రమే వచ్చాయి.

ప్రభుత్వ ఆదాయానికి గండి


స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ నుంచి ఏటా అధిక ఆదాయం సాధించే ప్రభుత్వానికి ఈసారి భారీగానే కోత పడింది. జిల్లాల పునర్విభజన జరిగినా ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందనేది అంతుపట్టకుండా ఉంది. నల్లగొండ అభివృద్ధి చెందుతుందా లేక సూర్యాపేటనే ముందడుగు వేస్తుందా... యాదాద్రి పుణ్యక్షేత్రం అంచనాలకు అందకుండా అభివృద్ధి సాధిస్తుందా అనే దానిపై ప్రజలు ఓ అంచనాకు రాలేకపోతున్నారు. దీంతో కొనుగోళ్లు తగ్గాయని అందరూ అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రియల్ వ్యాపారం పడిపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేలా లేదని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. రియల్ వ్యాపారం ఇప్పుడిప్పుడే పుంజుకునే అవకాశాలు లేకపోవడం స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ 2017-18 లక్ష్యాన్ని చేరడం కష్టమేనన్న భావన వ్యక్తమవుతోంది.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.


● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :
నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.30 (అడుగులు)
(115.78 టీఎంసీలు)


నీటి విడుదల
ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 669 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 850 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 850 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 780.00 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 637.65 అడుగులు
ఇన్‌ఫ్లో : 405 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.55 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.

పాత బండి కొన్నారా..!

● వెంటనే రిజిస్ట్రేషన్ చేయాల్సిందే..!! ● రిజిస్ట్రేషన్ బదలాయింపు మాత్రం అరకొరనే..



(ఆంధ్రజ్యోతి, యాదాద్రి, సూర్యాపేట)

ప్రతిరోజు వందలాది పాతవాహనాలను అమ్ముతుంటారు. రిజిస్ట్రేషన్లు మాత్రం చేసుకోరు. పేరు మార్పిడి జరగకపోవడంవల్ల పాత వారి పేరు మీదనే రిజిస్ట్రేషన్ ఉంటుంది. కొనుగోలు చేసిన వారు ఏదైనా ప్రమాదానికి కారణమైనప్పుడు వాహనాల రిజిస్ట్రేషన్ ఉన్న వారిపై కేసులు నమోదవుతాయి. ప్రమాదాలతో వాహనాలు అమ్మినవారికి ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ.. వాహన రిజిస్ట్రేషన్ బదిలీకాకపోవడంతో వారు కూడా బాధ్యులవుతారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో దాదాపు 90వేల వాహనాలున్నాయి. వీటిలో దాదాపు 60వేలవరకు ద్విచక్రవాహనాలు ఉన్నాయి. దాదాపు ఆరువేల వరకు కార్లు ఉంటాయి. అయితే వీటిలో కొత్తవాహనాలు కొనుగోలు చేసినపుడు.. అప్పటివరకు గల పాతవాహనాన్ని విక్రయించడం పరిపాటి. హైదరాబాద్ నగరానికి అత్యంత సమీపంలోని భువనగిరితో పాటు చౌటుప్పల్, రామన్నపేట, మోత్కూరు, ఆలేరు, రామన్నపేటవంటి పట్టణాలతోపాటు ఇతర మండలాల్లో పాత ద్విచక్రవాహనాలను విక్రయించే వ్యాపారులు చాలామంది ఉన్నారు. వీరు స్థానికులు వినియోగించిన వాహనాలతోపాటు హైదరాబాద్‌నుంచి ద్విచక్ర వాహనాలను కొనుగోలుచేసి స్థానికులకు సెకండ్‌సేల్‌గా వినియోగదారులకు అమ్ముతారు. హైదరాబాద్ నగరంలోని యూస్డ్ వెహికల్ దుకాణాలనుంచి కూడా పెద్దఎత్తున జిల్లాలో విక్రయాలు జరుగుతుంటాయి. జిల్లా వ్యాప్తంగా సగటున రోజుకు కనీసం 25నుంచి 50 వరకు వినియోగించిన వాహనాల క్రయవిక్రయాలు జరుగుతుంటాయి.

రవాణా శాఖ వద్ద బదిలీ కాని వివరాలు

వినియోగించిన వాహనాలు సెంకడ్‌హ్యాండ్‌గా క్రయవిక్రయాలు సాగుతున్నప్పటికీ చాలావరకు వాటి రిజిస్ట్రేషన్ వివరాలు మాత్రం రవాణా శాఖ వద్ద బదిలీ కావడంలేదు. దీంతో వాహనాలు విక్రయించిన యజమానుల పేర్లపైనే పాత వాహనాలు రోడ్లపై పరుగులు పెడుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు, నిబంధనలు అతిక్రమించిన సందర్భాల్లో ఆ వాహన వివరాలు గురించి సంబంధిత శాఖల అధికారులు వెతికితే పాత యజమాని వివరాలే వస్తున్నాయి. దీంతో చాలాసార్లు వాళ్ల మీదనే కేసులు నమోదవుతాయి. చలానాలు కూడా వారి చిరునామాలకే వెళ్తుంటాయి. కేసులు నమోదైన తర్వాత లబోదిబోమంటూ తమకేమీ సంబంధం లేదంటూ అధికారుల చుట్టూ తిరుగుతుంటారు. కొన్నిసార్లు నేరగాళ్లు కూడా ఇలాంటి బినామీ వాహనాలతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతుంటారు. ఇవన్నీ నివారించడానికి రవాణాశాఖ కొత్తగా సాఫ్ట్‌వేర్ రూపొందిస్తున్నారు. వాహనాన్ని కొనుగోలు చేసిన వెంటనే విక్రయదారులు ఆ వివరాలను రవాణాశాఖ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌చేసే అవకాశం కల్పించడానికి అధికారులు సమాయత్తమవుతున్నారు.

14 రోజుల్లోపు బదలాయింపు

జిల్లాలో భువనగిరి పట్టణంలో మాత్రమే మోటార్ వాహన ఇన్‌స్పెక్టర్ కార్యాలయం ఉంది. జిల్లాకేంద్రంలో ఆర్టీవో పోస్టు కూడా ఖాళీగా ఉంది. ఇన్‌చార్జి అధికారి జిల్లా అధికారిగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. నల్లగొండ జిల్లాకు చెందిన రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షిస్తారు. జిల్లాలో ప్రతిరోజు 25 నుంచి 50 ద్విచక్ర పాత వాహనాలు అమ్ముడవుతాయి. ఇవేకాక నెలకు 20నుంచి 30దాకా కార్లు, ఇతర వాహ నాలు కూడా అమ్ముడవుతున్నాయి. చాలామంది కొత్త వాటిని కొనుక్కోవడానికి పాత వాహనాలను అమ్మే స్తుంటారు. తక్కువ ధరకు వస్తుందని సామాన్యులు కొంటూనే ఉన్నారు. ఏ వాహనమైనా పునర్ విక్రయం జరిగిన 14రోజుల్లోపు యజమాన్య హక్కు బదలాయింపు పత్రాలను రవాణాశాఖలో అందజేసి నమోదు చేసుకోవాలి. కానీ అధికశాతం మంది కొనుగోలుదారులు దీనిని పట్టించుకోవడంలేదు. విక్రయించిన వారు కూడా పట్టించుకోవడంలేదు. కొత్తది కొనుక్కునే వారు మాత్రం అదనపు పన్ను భయంతో వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా కొనుగోలుదారులను పట్టుబడుతుంటారు. అమ్మినవాళ్లు రవాణాశాఖ ఫామ్ 29,30 పత్రాలపై కేవలం సంతకాలుచేసి ఇవ్వడమే కాకుండా వాటి కాపీలను రవాణా శాఖ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. వాహనం కొన్నవారి వివరాలను, మొబైల్ నెంబర్ పొందుపర్చాలి. అమ్మినవాళ్లు, కొన్నవాళ్లు ఆధార్ కార్డు వివరాలను అందజేయాలి.

పెరగనున్న రవాణా శాఖ ఆదాయం

పాత వాహనాలు రవాణా శాఖలో నమోదు చేయడంవల్ల రవాణా శాఖ ఆదాయం కూడా పెరుగుతుంది. ప్రతిరోజు జిల్లాలో 25నుంచి 50 ద్విచక్ర వాహనాలు, 20, 30 కార్లు, ఇతర పాత వాహనాలు అమ్ముడవుతుంటాయి. ఈవాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌లో యాజమాని పేరు బదిలీకోసం రోడ్డు రవాణా శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. కొన్న వారు రూ.500నుంచి 600వరకు ఈ-సేవలో చలానా ద్వారా డబ్బులు చెల్లించాలి. దీంతో రవాణా శాఖ ఆదాయం కూడా ఘననీయంగా పెరిగే అవకాశాలున్నాయి.

సూర్యాపేట జిల్లాలో..

సూర్యాపేట జిల్లాకేంద్రంలోనే ఐదు దుకాణాలను ఏర్పాటుచేశారు. జిల్లాలో 40నుంచి 50 పాత వాహనాలను విక్రయించే దుకాణాలు ఉన్నాయి. సూర్యాపేట, కోదాడ పట్టణాలలో మాత్రమే మోటార్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయాలున్నాయి. జిల్లా కేంద్రంలో ఆర్టీవో పోస్టు కూడా ఖాళీగా ఉంది. నల్లగొండ జిల్లాకు చెందిన రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో ప్రతిరోజు 10 ద్విచక్ర పాత వాహనాలు అమ్ముడువుతాయి. ఇవే కాక నెలకు 20నుంచి 30దాకా కార్లు కూడా అమ్ముడవుతున్నాయి. చాలా మంది కొత్త వాటిని కొనుగోలు చేయడానికి పాత వాహనాలను అమ్మేస్తుంటారు.

సరుకుల సమాచారం సెల్‌కు..

● రేషన్ దుకాణాల సరుకుల పంపిణీలో పారదర్శకత ● బతుకమ్మ నుంచి ఈ-ప్రక్రియకు శ్రీకారం



(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

పేద ప్రజలకు ప్రభుత్వం సబ్సిడీ ధరలపై అందిస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీలో పౌర సరఫరాల శాఖ పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యమిస్తోంది. చౌకధరల దుకాణాల్లో అక్రమాలను అరికట్టి.. సరుకులు పక్కదారి పట్టకుండా అనేక సంస్కరణలు తీసుకువచ్చిన అధికార యంత్రాంగం తాజాగా సరుకుల సమాచారాన్ని కార్డుదారుడి సెల్‌కు సంక్షిప్త సమాచారం (ఎస్ఎంఎస్) ద్వారా అందించడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే పాయింట్ ఆఫ్‌సేల్ విధానం ఈ పాస్ ద్వారా నిజమైన లబ్ధిదారుడు బయోమెట్రిక్‌లో కార్డు కలిగిన కుటుంబసభ్యుల్లో ఒకరి వేలిముద్రను స్వీకరించి ఈసరుకుల పంపిణీని కొన్ని జిల్లాలో ప్రవేశపెట్టారు. ఈవిధానాన్ని ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో అమలుచేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేస్తున్న జిల్లాల యంత్రాంగం తాజా రేషన్‌దుకాణాల్లో ఈ-సమాచార ప్రక్రియను మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తోంది. దీనిద్వారా రేషన్‌దుకాణానికి సరుకులు వచ్చిన విషయం, సరుకుల ధర, ఇతరులు తీసుకోకుండా అడ్డుకట్ట వేసే అవకాశాలు ఏర్పడతాయని అధికారులు అంటున్నారు.

సరుకుల పూర్తి సమాచారం

పేదలకు చౌకధరలపై సరుకుల సరఫరాను పారదర్శకతతో కట్టుదిట్టంగా అమలుచేయడానికి రేషన్ కార్డుదారుడి సెల్‌కు ఎస్ఎంఎస్ సమాచారం అందించడానికి ఏర్పాట్లుచేస్తున్నారు. అయితే ఈ-ప్రక్రియను రాష్ట్రంలో ఈ-పాస్ విధానం అమలు చేస్తున్న జిల్లాల్లో మొదట అమలు చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని హైదరాబాద్ తదితర జిల్లాలో ఈ-పాస్ విధానం అమలుచేస్తున్నారు. అయితే వచ్చే అక్టోబర్ నెలవరకు రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో అన్ని రేషన్‌దుకాణాల్లో ఈ-పాస్ విధానం అమలు చేయాలని నిర్ణయించారు. ఈమేరకు రాష్ట్రంలోని జాయింట్ కలెక్టర్లు ఈ-పాస్ విధానం అమలు చేయడానికి అవసరమైన కసరత్తులు దాదాపు పూర్తిచేశారు. ఈ-పాస్‌విధానం అమలులోగల రేషన్ దుకాణంలో లబ్ధిదారుడు సరకు కొనుగోలు చేసిన వెంటనే.. ఎంత పరిమాణం, ఎంత ధరకు కొనుగోలు చేశాడనే అంశం అతడిసెల్‌కు, లేదా సూచించిన సెల్‌కు సమాచారం వెళ్తుంది. దీంతో వినియోగదారుడికి సరుకు తక్కువ ఇచ్చినా.. ఎక్కువ ధర తీసుకున్నా వెంటనే తెలిసిపోతుంది. అక్రమాలు జరిగితే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయడానికి అవకాశం ఉంటుంది. దీంతో ప్రజాపంపిణీ వ్యవస్థలో పారదర్శకత ఏర్పడి రేషన్ దుకాణాల స్థాయిలో అక్రమాలకు అవకాశం ఉండదని భావిస్తున్నారు.

బతుకమ్మ పండుగనుంచి..

రేషన్‌దుకాణాల్లో అక్రమాలు అరికట్టడానికి ఈ-పాస్ విధానం అమలు జరిగే జిల్లాలోనే సరుకుల సమాచారం లబ్ధిదారుడి సెల్‌కు అందించే అవకాశాలున్నాయి. అయితే ప్రస్తుతం ఈ-పాస్ విధానం అమలులోలేని జిల్లాల్లో బతుకమ్మ పండుగ నుంచి అమలు చేయడానికి అధికారులు కసరత్తులు చేస్తున్నారు. బతుకమ్మ పండుగకు ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారుల కుటుంబాల్లో మహిళలకు రేషన్‌దుకాణాల ద్వారా బతుకమ్మ చీరల పంపిణీ చేపట్టనుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంతో పాటు రేషన్ దుకాణాల్లో ఈ-పాస్ అమలు చేయాలని పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం జిల్లాలో రేషన్ కార్డుదారులనుంచి అవసరమైన ఆధార్ సీడింగ్, కార్డుదారుల సెల్‌నెంబర్లతోపాటు వారి కుల, మత వివరాలను కూడా సేకరించి కంప్యూటరీకరణ చేస్తున్నారు.

వందశాతం ఆధార్ సీడింగ్



యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ-పాస్ విధానం అమలు చేయడానికి జిల్లా అధికార యంత్రాంగం ముమ్మర సన్నాహాలు చేస్తోంది. ప్రధానంగా ఆధార్ సీడింగ్, దాని ద్వారా కార్డుదారుల మతం, కులం వివరాలను సేకరిస్తున్నారు. అదేవిధంగా వారి కుటుంబ యజమాని లేదా సూచించిన సెల్‌నెంబర్‌ను సమాచారం అందించడానికి సేకరిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రస్తుతం 2,02,152 రేషన్ కార్డులున్నాయి. ఈ కార్డుల్లో 7,75,889 మంది కుటుం బసభ్యులు నమోదయ్యారు. వీరికి సంబంధించిన ఆధార్ సీడింగ్ వివరాలు ఇప్పటికే జిల్లాలో నూటికి నూరుశాతం పూర్తి చేసి రాష్ట్రంలోనే మొదటిస్థానం పొందారు. జిల్లాలో ఇప్పటివరకు మతాల వారికి కా ర్డుదారుల వివరాలు 81.75 శాతం సేకరించి రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచారు. అదేవిధంగా కులాలవారి వివరాల సేకరణ లో 88.88శాతం పూర్తిచేసి, రాష్ట్రంలో 9వ స్థానంలో ఉన్నారు. అదేవిధంగా కార్డుదారుల సెల్‌నెంబర్ల సేకరణను 58.14శాతం పూర్తిచేసి 13వస్థానం పొందారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1,8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ముక్తాపూర్‌లో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం స్థల పరిశీలన

ముక్తాపూర్ (భూదాన్‌పోచంపల్లి) : మండలపరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు కేటాయించిన స్థలాన్ని ఆర్డీవో సూరజ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ముక్తాపూర్ గ్రామానికి చెందిన అబ్దుల్‌నగర్ రెవెన్యూ పరిధిలోని 15 సర్వే నెంబర్‌లోని భూమిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన, భూ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, సర్పంచ్ మునుకుంట్ల బాలచంద్రంగౌడ్, ఎంపీటీసీ గుండ్ల హరిశంకర్‌గౌడ్, వీఆర్‌వోలు రాఘవేంద్ర, రవీందర్‌రావు పాల్గొన్నారు.

చేనేత అభివృద్ధికి ప్రభుత్వం చేయూత : కూసుకుంట్ల


పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్ : చేనేత రంగ అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం చేయూతనందిస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎస్.లింగోటంలో రూ.25 లక్షలతో నిర్మించనున్న చేనేత కామెన్ ఫెసిలిటీ సెంటర్ భవనం నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేతరంగ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. చేనేత వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు విధిగా చేనేత వస్త్రాలను వాడేలా చర్యలు తీసుకుంటుందన్నారు.

సారా నిర్మూలనే ధ్యేయం

చౌటుప్పల్ టౌన్: పచ్చని కుటుంబాలను నాశనం చేసే సారా నిర్మూలనే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సారా అమ్మకం వృత్తిని దూరం చేసినందుకు బొల్లెపల్లి యాదమ్మకు పునరావాసం కింద మండల కేంద్రంలో రూ.2లక్షలతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కిరాణం దుకాణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సారాయి అమ్మకం వృత్తి నుంచి బయటపడిన వారికి ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు.

పారిశుధ్య ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

పట్టణంలో విద్యార్థులు నిర్వహించిన పారిశుధ్య ర్యాలీని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌లు ప్రారంభించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎం.దయాకరాచారి, ఏడీ పద్మ, ఆబ్కారీ సీఐ జి.నాగలత, ఎస్ఐ కిష్టయ్య, ఎంఇవో రాములు, సర్పంచ్‌లు బొంగు లావణ్య, చెన్నగోని విజయలక్ష్మి, ఎంపీటీసీ పిట్టల శంకరమ్మ, పల్చం దశరధ, చైర్మన్ జల్ల లక్ష్మినారాయణ, గడ్డం భాస్కర్, గంజి గణేష్, కొడెం సత్యనారాయణ, గంజి శ్రీనివాస్, తాటి అంజయ్య, ఇడెం నర్సింహా, టీఆర్ఎస్ నాయకులు చింతల దామోదర్‌రెడ్డి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, పాక చిరంజీవి, వర్కాల రవి వార్డుసభ్యులు జటంగి కృష్ణ, ఎండీ బాబాషరీఫ్, ఈవోఆర్డీ జి.నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ


వరలక్ష్మి పూజలో పాల్గొన్న మహిళలు

● రామకృష్ణ దేవాలయంలో వరలక్ష్మీ పూజలు

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ మండలకేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శుక్రవారం వరలక్ష్మీ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు బడుగు మాణిక్యం, ఎంపీటీసీ బడుగు మణెమ్మ, కానుగు శేఖర్, గుర్రం పాండురంగ, చెరుకు యాదయ్య, కొసనం రాంరెడ్డి, మునుకుంట్ల జంగయ్యగౌడ్ దంపతులు పాల్గొన్నారు.

● అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

చౌటుప్పల్ టౌన్ : చౌటుప్పల్ మండల కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్ ఆవరణలో శుక్రవారం అగ్నిమాపక కేంద్రం సిబ్బంది అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర అధికారి జే.ఈశ్వర్‌బాబు, ప్రసాదరావు, కె.యాదగిరి, ఎ.మల్లేషం, గోవర్ధన్, నర్సింహ పాల్గొన్నారు.

● న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

సంస్థాన్‌నారాయణపురం: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం మండల కేంద్రంలో 3వ రోజుకు చేరుకుంది.

చౌటుప్పల్ టౌన్: మండల కేంద్రంలో గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన సమ్మె మూడోరోజుకు చేరింది. సమ్మెలో యూనియన్ అధ్యక్షుడు నర్సింహాచార్యులు పాల్గొన్నారు.

● ప్రతిఒక్కరూ పారిశుధ్యాన్ని పాటించాలి

వలిగొండ: మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులు, గ్రామ పంచాయతీ కార్మికులు పారిశుధ్య ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, మార్కెట్ కమిటీ చైర్మన్ మారగోని జంగాలుగౌడ్, విస్తరణ అధికారి పద్మావతి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

రామన్న పేట: పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కక్కిరేణి ఎల్లమ్మ, జడ్పీటీసీ జినుకల వసంత, సర్పంచ్ నకిరేకంటి మొగులయ్య, ఎంపీటీసీ ఉట్కూరి శోభ, ఆకారపు మధుబాబు, ఈవో ఆర్‌డీ పెరికె శ్రీరాములు పాల్గొన్నారు.

● భక్తిశ్రద్ధలతో కంఠమహేశ్వరస్వామి బోనాలు

వలిగొండ: మండల కేంద్రంలో గౌడ కులస్థులు భక్తి శ్రద్దలతో కంఠ మహేశ్వరస్వామి బోనాల పండుగను నిర్వహించారు. కార్యక్రమంలో బత్తిని అయోధ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మారగోని జంగాలుగౌడ్, పల్చం రమేష్, పల్చం భాను, కాసుల వెంకన్న, బత్తిని నాగేష్, పాండు, కొండూరి సాయి పాల్గొన్నారు.

● గొర్రెలకు బీమా సౌకర్యం కల్పించాలి

వలిగొండ: సీజనల్ వ్యాధులతో చనిపోయిన ప్రతి గొర్రెకు బీమా సౌకర్యం వర్తింపజేయాలని కల్పించాలని జిల్లా డైరెక్టర్ దేశబోయిన సూర్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

● విద్యార్థులకు ఎంఆర్ టీకా

రామన్న పేట: రామన్నపేటలోని వివేకానంద పాఠశాలలో శుక్రవారం మీజిల్స్, రూబెల్లా వ్యాధి నివారణకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నీల కిరణ్మయి, ఉపాధ్యాయులు అస్మా, ముబీన్, నాగరాజు, స్వామి, రేణుక, నర్సింహా, మల్లేష్, ఫర్హానా పాల్గొన్నారు.

● త్రిశక్తిలో ప్రత్యేక పూజలు

వలిగొండ: మండల కేంద్రంలోని హరిహర త్రిశక్తి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం మహంకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి విగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బిన్నూరి గోపాలకృష్ణ, డాక్టర్ సాజీ కమలాకర శర్మ, అనురాధ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నగౌడ్ ఆశయసాధనకు కృషిచేయాలి


పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రవికుమార్

చౌటుప్పల్ : సర్దార్ సర్వాయి పాపన్న ఆశయసాధనకు దళిత, బహుజనులు కృషిచేయాలని తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లె రవికుమార్ కోరారు. గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె రవికుమార్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా కిలాసాపూర్ గ్రామంలో సాధారణ గీత కార్మిక కుటుంబంలో జన్మించిన పాపన్న భూస్వాముల దోపిడి, పెత్తందారుల కు వ్యతిరేకంగా పోరాడారన్నారు. బహుజనులు ఏకమైతే రాజ్యాధికారం సిద్ధిస్తుందని ఆనాడే నిరూపించిన ఘనత పాపన్నదన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాయితి రమేష్‌గౌడ్, బొంగు జంగయ్యగౌడ్, సుర్వి నర్సింహాగౌడ్, ఎంఎస్ గౌడ్, ఉష్కాగుల నాగరాజుగౌడ్, చెవగోని మహేష్, తొర్పునూరి లింగస్వామి, కొయ్యాడ నర్సింహా, పల్సం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తంగడపల్లి, పీపల్‌పహాడ్, అంకిరెడ్డిగూడెం, ఎల్లగిరి, నేలపట్ల, తదితర గ్రామాల్లో పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బడేటి సత్యనారాయణ, తాళ్ల యాదగిరి, కప్పల శ్రీనివాస్‌గౌడ్, సుర్వి మల్లేష్‌గౌడ్, గోపి సుధాకర్, మారగోని అశోక్‌గౌడ్, కొండూరు వసంత, బొడ్డు ముత్యం పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్ : మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో సర్వాయి పాపన్న జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముప్పిడి సైదులుగౌడ్, రాచకొండ యాదగిరి, వైస్‌ఎంపీపీ కాయితి రమేష్, కొండూరు వెంకన్న, బొంగు జంగయ్య, ఊడుగు శ్రీనివాస్, ఎరుకల మల్లేశం, బత్తుల లక్ష్మయ్య, కొయ్యడ సైదులు, అంజయ్య, సత్యనారాయణ, రమేష్, రవి, మహేందర్, పాండు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ నాయకులు

కల్లు గీత సంఘం ఆధ్వర్యంలో... కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, రాగీరు కిష్టయ్య, పల్లె మల్లయ్య, బద్దం అంజయ్య, పొట్ట శ్రీనివాస్, ఈదయ్య, అంజయ్య, శంకరయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: గౌడ సంఘం, గౌడ యువజన సంఘం ఆద్వర్యంలో మండల కేంద్రంలో సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాలకుర్ల యాదయ్య, కొండ శ్రీకాంత్, పాలకుర్ల సతీష్, దూసరి శ్రీనివాస్, ఉష్కాగుల గిరిబాబు, మొగుదాల ప్రణయ్, తండా వెంకటేష్, పందుల కార్తీక్, అంతటి స్వామి, ధనంజీ, సురేష్, వెంకటేష్, నరేష్, నవీన్, గంగాపురం సాయి తదితరులు పాల్గొన్నారు.


సంస్థాన్ లో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట మండలాల వినియోగదారులు ఈనెల 17 నుంచి 18వరకు బుకింగ్ చేసుకున్న వారికి శనివారం గ్యాస్ సరఫరా చేయబడును.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి - జయ జానకి నాయక
శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి

భూదాన్‌పోచంపల్లి

సాయిరాం : నేనే రాజు నేనే మంత్రి

కోర్టుల్లో సాక్ష్యంగా సీసీ కెమెరాల రికార్డింగ్ : డీసీపీ

చౌటుప్పల్ టౌన్ : సీసీ కెమెరాల రికార్డింగ్‌ను కోర్టులు సాక్షంగా పరిగణిస్తున్నాయని డీసీపీ పి.యాదగిరి తెలిపారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో శుక్రవారం సీసీ టీవీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని డీసీపీ మాట్లాడుతూ నేరాల అదుపునకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయన్నారు.

పోలీసులకు హెల్మెట్ల పంపిణీ... చౌటుప్పల్ ఏసీపీ పరిదిలోని ఎనిమిది పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న 180 మంది పోలీస్‌లకు శుక్రవారం ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. రాచకొండ పోలీస్ కమిషనర్ ఎం.ఎం.భగవత్, ఎమ్మెల్యే కూసుకుంట్లప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, డీసీపీ యాదగిరి, ఆర్డీవో ఎస్.సూరజ్‌కుమార్, ఏసీపీ స్నేహిత, సీఐ నవీన్‌కుమార్‌లు పోలీస్‌లకు హెల్మెట్లు అందజేశారు.

దాతలను సన్మానించిన కమిషనర్.... మండలంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలకు నిధులు సమకూర్చిన దాతలను రాచకొండ పోలీస్ కమిషనర్ సన్మానించారు. ఆరు గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు తన కోటా నిదుల నుంచి 5లక్షలు ప్రకటించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని పది లక్షలు కేటాయించిన ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, రెండు లక్షలు ఇచ్చిన దివీస్ సంస్థ తరుపున అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి.సుధాకర్, 2లక్షల30 వేలు ఇచ్చిన నోసీ కంపనీ తరుపున శేఖర్, లక్ష రూపాయల వైరింగ్ కనెక్టివిటీ ఇచ్చిన దేవీ కేబుల్ అధినేత పోలోజు శ్రీనివాసచారిలను కమిషనర్ సన్మానించారు.

దృశ్యకావ్యం



నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం


కరిగిపోయిన కాలాన్ని పది కాలాల పాటు ఒడిసిపట్టి కళ్లముందు సాక్షాత్కరింప చేసేదే చిత్రం(ఫొటో). నిన్నటి జ్ఞాపకాలను రేపటికి సజీవంగా ఉంచుతుంది. ఒక్క ఫొటో కోట్ల భావాలను తెలియజేస్తుంది. ఒకప్పుడు కెమెరాలు, స్టిల్ కెమెరాలతో వృత్తిగా ఎంచుకున్న కెమెరామన్‌లు మాత్రమే ఫొటోలు తీసేవారు. ప్రాచీన కాలంలో కెమెరా అంటే ఒక చీకటి గదిలో వస్తువులపై కాంతిని ప్రసరింపజేసి దానిని చిత్రీకరించేవారు. జ్ఞాపకాలను మనస్సు దొంతరల్లో దాచుకునే శక్తి ఫొటోలకే ఉంది. నిత్య జీవితంలో ఫొటో ఓ ప్రత్యేకతను సంతరించుకుంది. మనిషి పుట్టింది మొదలు చివరివరకు అన్నింటా ఫొటోలే ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. చరిత్రను రేపటి తరాలకు తెలియపరచడానికి అతి ముఖ్యమైనది ఫొటోనే అనడంలో సందేహం లేదు.

సాయం సంధ్యవేళ



యాదాద్రి భువనగిరి వెంకిర్యాల చెరువు సమీపంలోని దృశ్యం

మూసీ మురిసిన వేళ



వలిగొండ మండలం సంగెంలో మూసీ పరవళ్లు

పంట తడిచి.. రైతు కంటతడి




అకాల వర్షంతో భువనగిరి మార్కెట్‌లో తడిసిన ధాన్యం

బురదమడిలో నారుట్రక్కు



అడ్డగూడూరులో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు

దాహం కేకలు




తుర్కపల్లి మండలం ధర్మారంతండాలో చుక్కచుక్కగా వస్తున్న నల్లా














భువనగిరి ఖిల్లాపై కారుమబ్బులు



పానగల్లులోని పురాతన ఆలయం



యాదాద్రి పుణ్యక్షేత్రం ముఖచిత్రం







ఆనంద హేల



భువనగిరి గురుకుల పాఠశాలలో సాంస్కృతిక ప్రదర్శన

పువ్వల్లే నవ్వాల్.. నవ్వాల్



బీబీనగర్ పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవ సందర్భంగా చిరునవ్వుల్లో..

రైతు బతుకుబండి



భూదాన్ పోచంపల్లిలో ఎడ్లబండిలో పశుగ్రాసం తీసుకొస్తూ ఇలా..

ప్రకృతితో మమేకం



భూదాన్ పోచంపల్లిలో మండలంలో రోడ్డుపై బాతుల పరుగులు

బతుకు పోరాటం



కాళ్లు చేతులు లేక జీవన భృతి కోసం రోడ్డుపై ఇలా..


ఫొటోలు: స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు విజయ్(నల్లగొండ), రాజు(యాదాద్రి), ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. 'LIMIT' కు సరైన కోడ్?
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. 'ATTENTION' కు సరైన కోడ్?
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. 'LOVE' కు సరైన కోడ్?
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. 'UNIT' కు సరైన కోడ్?
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. MOVE కు సరైన కోడ్?
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. 4, 22, 108, 430, 1288, -----------
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. 8, 3, 2, 3, 10, -------
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. 10, 9, 20, 57, 232, ---------
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. 85, 40, 69, 54, 72, 14, 56, ---------
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. 13, 18, 31, 49, 80, -------
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10
12. a - c - cb - ab - cab - ba - ca -
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. a - c - bc - acda - da - ca - cd
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. UZ, OR, IL, EH, -------
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. AAZ, BDX, DIT, HPN, -----------
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A,



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. A కి Z ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. Q కి K ఏమవుతారు?
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. M కి C ఏమవుతారు?
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?


5	9	17
32	63	125
86	171	?

ఎ) 346 బి) 348 సి) 341 డి) 382
30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) K బి) I సి) E డి) B
32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) F డి) E
33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) L బి) H సి) D డి) K
34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) C బి) A సి) K డి) J
35. కేవలం గాయకులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) I డి) A
36. P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F
39. FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?
ఎ) H బి) N సి) R డి) F
40. ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

		13) బి	21) సి	29) సి	37) ఎ
		14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
1) బి	7) సి	15) సి	23) సి	31) బి	39) ఎ
2) ఎ	8) ఎ	16) బి	24) డి	32) డి	40) ఎ
3) సి	9) డి	17) సి	25) బి	33) ఎ	41) సి
4) ఎ	10) బి	18) డి	26) ఎ	34) సి	42) ఎ
5) ఎ	11) బి	19) సి	27) సి	35) డి	43) సి
6) బి	12) ఎ	20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: **30**
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఏఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్ల మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **80**
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా

2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం

3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త

4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్

5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి

6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు

7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు

8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు

9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3

10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు

11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47

12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4

13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు

14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ

15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్

16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం

17. 'మస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు

18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్

19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ

23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ

24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్

25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ

26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు

27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ

28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం

29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా

30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్

31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70

32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం

33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)

34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు

35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు

36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్

37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్

38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్

41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ

42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్

43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ

44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్

45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ

48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు

49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ

50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జీఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152

- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984

- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542

- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32

అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in



జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▶..........................
2. SGNI ▶..........................
3. FTLI ▶..........................
4. CPYO ▶..........................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▶..........................
2. వేశంమాస ▶..........................
3. కాగారారం ▶..........................
4. వాదేయంల ▶..........................

చెప్పగలరా?


ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి





స్మైల్ ప్లీజ్



ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యుజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?

రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.


టీచర్ : !!!!!!!!!


రంగులు అద్దండి



క్రాస్ వర్డ్

music editing | sound reports | voice weather | sports announce





జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

- SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15
- రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
- శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
- శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
- నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
- రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
- రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
- శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
- స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
- అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

- సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
- సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
- నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
- ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
- BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
- విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
- సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
- రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
- సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
- శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

- ASIAN Lakshmikala CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
- ASIAN Multiplex Kukatpally - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
- ASIAN Cinemas అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
- ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
- ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
- ASIAN Cine Square Uppal - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
- ASIAN Shah Shahenshah ఎ/సి - చింతల్ 11.15,6.15
- PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
- PVR Cinemas Inorbit Mall 10.20,1.30,4.40,7.50,11.00
- PVR Cinemas RK Complex బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
- PVR Cinemas Central Mall ఎ/సి - 10.20,1.30,7.50,11.00
- PVR Cinemas Froum Mall 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
- INOX GVK 11.15,1.00,4.10,7.25,10.40
- INOX 10.50,12.55,4.00,7.05,10.10
- BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
- BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
- Cinépolis Kukatpally 11.10,1.50,4.30,7.15,10.25
- Cinépolis CCPL - Malkajgiri 10.10,1.15,4.20,7.25,10.30
- Cinépolis Attapur 10.40,1.40,4.20,7.40,10.30
- TIVOLI Secunderabad ఎ/సి - 1.20,7.00,10.15
- Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
- Miraj Cinemas 11.30,2.30,8.00,11.00
- T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
- BVK Multiplex L.B.Nagar 11.00,4.30,7.30,10.00
- ASIAN Cinemas - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
- GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- SF Cinemas Warangal - వరంగల్ 12.45,3.55,7.05,10.15
- SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35



శ్రీమయూరి

70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15

లక్ష్మీకళా - మూసాపేట్ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ | ఎంక్యూబ్ - అత్తాపూర్

వెంకట్రామా - వరంగల్ | పవన్ ఎ/సి - నిజామాబాద్ | భువనేశ్వరి - ఐజా
రాజా డీలక్స్ - కరీంనగర్ | సాయికృష్ణ - కోదాడ | కిన్నెరసాని - ఖమ్మం
బృందావన్ - వనపర్తి | అలంకార్ - సూర్యాపేట | శ్రీనివాస - తాండూర్
మహేశ్వరి - మహబూబ్‌నగర్ | శ్రీనివాస - ఆమన్‌గల్ | SSV గణేష్ - షాద్‌నగర్
కృష్ణ ఎ/సి - సత్తుపల్లి | లక్ష్మీ ఎ/సి - శంకర్‌పల్లి

Contact Nos. 9391013613 / 9849051354

నేడే చూడండి



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ - మూసాపేట్

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

Contact - 9296509333



శ్రీమయూరి

70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
6.15,9.15

నేడే చూడండి



దేవి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట్ 11.00,2.00
శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 1.00,3.30,8.15,10.45
PVR మాదాపూర్ 11.35,2.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR కూకట్‌పల్లి 11.10,1.50,5.00,7.35,10.50
INOX బంజారాహిల్స్ 11.00,4.40,7.20,10.00
INOX - కాచిగూడ 10.20,5.25,9.50
- అమీర్‌పేట్ 11.00,1.50,7.40
ఎ/సి - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,2.20,7.55,10.45
Cinépolis - అత్తాపూర్ 11.10,2.00,7.35
Cine Planet ఎ/సి - కొంపల్లి 10.50,4.00,7.40
- దిల్‌సుఖ్‌నగర్ 11.40,2.20,7.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,9.15
సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,4.50,7.50
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.50,4.50
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.40,10.40
రాధిక ఎ/సి - కాప్రా 1.50,7.40
- ఎల్.బి.నగర్ 11.15,4.45,10.15
శ్రీదేవిమాల్ ఎ/సి - హన్మకొండ
ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30,6.30,9.30
గంగా మల్టీప్లెక్స్ ఎ/సి - గడ్డిఅన్నారం 2.15,9.15
షహాన్ షా - హెచ్ఎంటి చింతల్ 11.30 AM
స్వప్న ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్ | శ్రీదేవి 70 ఎ/సి - నిజామాబాద్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం | కృష్ణప్రియ ఎ/సి - కోదాడ
సాయికృష్ణ - కరీంగనగర్ | దుర్గా కళామందిర్ - జగిత్యాల
శ్రీనివాస - మహబూబ్‌నగర్ | విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Big Cinemas అమీర్‌పేట్ - 10.20,5.00
Big Cinemas శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX BVK ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వినాయక చవితి శుభాకాంక్షలతో... **"పెళ్ళిచూపులు"** ఫేమ్
"విజయ్ దేవరకొండ" నటించిన
YOUTHFUL ENTERTAINER

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

లక్ష్మీకళ - మూసాపేట్	లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి	CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్
రాధిక ఎ/సి - కాప్రా	కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
షా షహెన్‌షా ఎ/సి - చింతల్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీటౌన్ ఎ/సి - మియాపూర్
ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ఉషాప్రసాద్ - నిజామాబాద్
జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ఎస్2 సినిమాస్ - వరంగల్
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

KFC ENTERTAINMENT

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | **తిరుమల** - కరీంనగర్ | **ఆదిత్య** 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20
సినీపోలీస్ మంత్రమాల్ - అత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | **శ్రీరామా** ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

నేడే చూడండి



పద్మావతి సినీప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్ 11.45AM, 11.00PM
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ 11.00,4.55,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్ 11.00 PM
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట 11.00,2.40,7.55
PVR ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 11.55,2.40,5.25,10.50
INOX జి.వి.కె. మాల్ ఎ/సి - బంజారాహిల్స్ 10.40,7.35
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ 10.55,7.15
Big Cinemas బిగ్ సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,4.40
Big Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి 11.20,4.55,10.30
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 2.20, 7.15
Cinépolis మంత్రామాల్ ఎ/సి- అత్తాపూర్ 10.40,3.50,10.20
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00, 4.40
మీరజ్ శాలిని శివాని ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్ 1.35,10.15
ASIAN ఎంక్యూబ్ ఎ/సి- అత్తాపూర్ 11.00,4.50

ఇంద్ర స్వప్న మాల్ ఎ/సి - బీదర్ | శెట్టి మల్టీప్లెక్స్ ఎ/సి - గుల్బర్గా
ముక్తా ఎ2 ఎ/సి - గుల్బర్గా | మీరజ్ సినిమాస్ ఎ/సి - గుల్బర్గా

RAGHUVARAN IS BACK

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల




సప్తగిరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి
లక్ష్మీకళ - మూసాపేట్	PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	INOX ఎ/సి - కాచిగూడ	సినీటౌన్ - మియాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా	ఎ/సి - అమీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	ఎ/సి - శామీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
ASIAN షా షహెన్‌షా - చింతల్	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	SVC ప్రతీమ - కరీంనగర్
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ఎస్2 - వరంగల్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS

SUCCESSFULL YOUTHFUL HIT...



అంజలి ఎ/సి - సికింద్రాబాద్

PVR ఎ/సి - కూకట్‌పల్లి | ఎ/సి - అమీర్‌పేట్ | Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి | Cine Planet ఎ/సి - కొంపల్లి

అలంకార్ 70 ఎ/సి - సూర్యాపేట	**విశ్వరూప** 70 ఎ/సి - కొత్తగూడెం
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్	**రాజా** డీలక్స్ ఎ/సి - కరీంనగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్	ASIAN **శ్రీదేవి** ఎ/సి - హన్మకొండ
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్	GEETHA ASIAN **గీతా** ఎ/సి - నిజామాబాద్

త్వరలో: **వెంకటేశ్వర** ఎ/సి - మర్రిపెడ, **వెంకటేశ్వర** - తిరుమలగిరి

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

PRASADS 11.30,5.00,8.15	ఇసిఐఎల్ - 2.15,9.15
PVR - మాదాపూర్ 1.00,7.25	INOX - బంజారాహిల్స్ 2.25,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 7.30PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ASIAN - అత్తాపూర్ 1.30PM
Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinépolis - అత్తాపూర్ 7.35PM	Cinetown - మియాపూర్ 2.30PM
TIVOLI 11.00,10.00PM	ASIAN - హన్మకొండ - 4.50PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35
ASIAN - ఉప్పల్ 1.45,7.45	

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC **ప్రతిమ** - కరీంనగర్ | SVC **దేవి** - జనగాం | SVC **రామకృష్ణ** - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

ఖైరతాబాద్ గణేశునికి పోచంపల్లి శాలువా

భూదాన్‌పోచంపల్లి: హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో ప్రతిష్ఠించే మహాగణపతి మెడలో అలంకరించే శాలువాను భూదాన్‌పోచంపల్లికి చెందిన చేనేత కళాకారులు తయారు చేస్తున్నారు. మండల పరిధిలోని కనుముకుల గ్రామంలోని పోచంపల్లి హ్యాండ్లూమ్‌పార్కులో మగ్గంపై నేసిన శాలువాను వినయక చవితి రోజున గణేష్ ఉత్సవ కమిటీకి అందజేయనున్నారు. గత రెండేళ్లుగా హ్యాండ్లూమ్‌పార్కు యాజమాన్యం ఖైరతాబాద్ గణపతికి వాలువాను తయారుచేసి బహూకరిస్తుండగా ఈ ఏడాది కూడా 25 మీటర్ల పొడవైన శాలువాను నేయిస్తున్నారు. వినాయక చవితి రోజున బహూకరిస్తామని హ్యాండ్లూమ్‌పార్కు చైర్మన్ కడవేరు దేవేందర్ తెలిపారు.



శాలువా నేస్తున్న కార్మికుడు, పరిశీలిస్తున్న చేనేత కార్మికులు

నేరాల అదుపునకు..

మూడో కన్ను

● రాచకొండ పోలీస్ కమిషనర్ ఎం.ఎం.భగవత్



సమావేశంలో మాట్లాడుతున్న భగవత్, సీసీ టీవీలను ప్రారంభిస్తున్న దృశ్యం

చౌటుప్పల్ టౌన్: సీసీటీవీలతో నేరస్థులను గుర్తించడం సులభతరమవుతుం దని రాచకొండ పోలీస్ కమిషనర్ ఎం.ఎం.భగ వత్ అన్నారు. చౌటుప్పల్ పట్టణంతోపాటు జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన 50 కమ్యూనిటీ సీసీకెమెరాలను శుక్రవారం స్థానిక గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిలతో కలిసి భగవత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భగవత్ మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలోనే మొదటగా చౌటుప్పల్‌లో అధునాతన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. జూమ్‌తో ఒక కెమెరా 3 కి.మీటర్ల దూరం వరకు దృశ్యాలను రికార్డు చేస్తుందని, మరో కెమెరా ఆటోమెటిక్‌గా వాహనాల నెంబర్లను గుర్తిస్తుందని కమిషనర్ తెలిపారు. వాహనాల రద్దీ అధికంగా ఉండే 165 నెంబర్ జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతుంటాయని, సీసీ కెమెరాలతో ప్రమాదాలు చేసిన వాహనాలను గుర్తించడం, నిందితులను పట్టుకోవడం సులభమవుతుందన్నారు. బోగస్ కేసులు తగ్గేందుకు సీసీ టీవీ కెమెరాలు ఉపయోగపడుతాయని, ప్రతి గ్రామంలో దాతల సహకారంతో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ కోరారు. మహిళల భద్రతలో తెలంగాణకు దేశంలోనే రెండో రాష్ట్రంగా గుర్తింపు వచ్చిందని, శాంతి భద్రతల పరిరక్షణతోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ చెప్పారు. ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ మాట్లాడుతూ సీసీటీవీ కెమెరాల ఏర్పాటుతో చౌటుప్పల్ పట్టణం భద్రతా వలయంలోకి వచ్చిందని, ప్రజల రక్షణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్రామాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయుటకు రూ.5లక్షలు తన నిధులనుంచి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో భువనగిరి డీసీపీ పి.యాదగిరి, చౌటుప్పల్ ఆర్డీవో ఎస్.సూరజ్‌కుమార్, ఏసీపీ కె.స్నేహిత, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీపీ చిల్కూరీ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచ్ బొంగు లావణ్య, సీఐ నవీన్ కుమార్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎం.దయాకరాచారి, అంజన్ రావు, సిహెచ్.ధనుంజయ్య, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

యాదాద్రిలో వరలక్ష్మీ వ్రతాలు

● స్వామివారికి ఘనంగా సువర్ణ పుష్పార్చనలు.. లక్ష పుష్పార్చనలు ● నేత్రపర్వంగా ఆండాల్ అమ్మవారి ఊంజల్‌సేవ

యాదాద్రి టౌన్: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో పవిత్ర శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకొని ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. బాలాలయంలో లక్షపుష్పార్చనలు, స్వామివారికి సువర్ణ పుష్పార్చనలు, ఆండాల్ అమ్మవారి ఊంజల్‌సేవ సంప్రదాయరీతిలో కొనసాగాయి. శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా స్వామి సన్నిధిలో ఉచితంగా సామూహిక వరలక్ష్మీ వ్రతపూజలు చేపట్టడం ఆలయ సంప్రదాయం. కొండపైన శివాలయం పక్కన నిర్మాణంలో ఉన్న లడ్డూ ప్రసాదాలయ భవనంలో ఉచిత సామూహిక వ్రతపూజలకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. సుమారు 200మంది మహిళలు పాల్గొనే విధంగా అధికారులు ఏర్పాట్లు చేపట్టగా 160కిపైగా మహిళలు వరలక్ష్మీ వ్రతపూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. విఘ్నేశ్వరుడికి తొలి పూజలు, వేద మంత్రాలతో వరలక్ష్మీ పూజలకు తెరతీశారు. మహాలక్ష్మీ అమ్మవారిని కొలుస్తూ శ్రీసూక్త పఠనాలతో ప్రత్యేకపూజలు చేసి అష్టోత్తర శత నామాలతో కుంకుమార్చనలు జరిపారు. పూజాపర్వాలను దేవస్థాన స్థానాచార్యులు సందుగుల రాఘవాచార్యులు, ప్రధానార్చకులు నల్లన్‌థిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కారంపూడినరసింహాచార్యులు, సిద్ధాంతి గౌరీభట్ల సత్యనారాయణశర్మ, అర్చకబృందం, పురోహితులు నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి దంపతులు, ఈవో గీతారెడ్డి, ఏఈవోలు ఆకునూరి చంద్రశేఖర్, దోర్బల భాస్కరశర్మ, వేముల రామ్మోహన్, పర్యవేక్షకులు గజ్వేల్ రమేశ్‌బాబు, రాజన్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్న మహిళలు, (ఇన్‌సెట్‌లో) వరలక్ష్మీ అమ్మవారు



పూజల్లో పాల్గొన్న ఈవో గీతారెడ్డి

ఘనంగా సువర్ణ పుష్పార్చనలు

స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొలిపిన ఆచార్యులు ఆస్థానపరంగా స్వయంభువులను కొలిచి బాలాలయ కవచమూర్తులకు హారతి నివేదనలు చేశారు. అనంతరం 108 బంగారు పుష్పాలతో స్వామివారిని అర్చించారు. ఆలయంలో సువర్ణ పుష్పార్చనలు, అష్టోత్తరాలు, వ్రత మండపంలో సత్యదేవుడి వ్రతాలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. అనుబంధ శివాలయంలో రామలింగేశ్వరుడికి నిత్య ఆరాధనలు శైవ సంప్రదాయ పద్ధతిలో జరిగాయి. పంచనారసింహుడు కొలువైన యాదాద్రిక్షేత్రంలో ప్రతీ ఏకాదశీ పర్వదినం రోజున స్వామిని లక్ష పుష్పాలతో అర్చించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. స్వామి, అమ్మవార్ల సహస్ర నామాలు, లక్షపుష్పాలతో అర్చించారు.

కన్నులపండువగా ఊంజల్‌సేవ

స్వామివారి సన్నిధిలో కొలువుదీరిన ఆండాల్ అమ్మవారి ఊంజల్‌సేవా పర్వాలు శుక్రవారం నేత్రపర్వంగా సాగాయి. బాలాలయంలో సాయత్రంవేళ ఆండాల్ అమ్మవారిని పట్టుపీతాంబరాలు, బంగారు, ముత్యాల ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించారు. బాలాలయ మండపంలో వేద మంత్రాలతో ఊరేగించిన అర్చకులు సేవకు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు మంగళ నీరాజనాలు పాడారు. అర్చకుల, వేదపండితుల వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల మధ్య ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. అనుబంధ ఆలయంగా కొనసాగుతున్న పాతగుట్ట ఆలయంలో స్వామివారికి సువర్ణ పుష్పార్చనలు, ఆండాల్ అమ్మవారి ఊంజల్ సేవోత్సవాలు సంప్రదాయరీతిలో కొనసాగాయి.

కొండపైన స్వచ్ఛబారత్

యాదగిరికొండపై సికింద్రాబాద్, సైనిక్‌పురి భవాన్స్ వివేకానంద కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ల బృందం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన సిబ్బందికి స్వచ్ఛ్‌భారత్, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యుడు స్వామి చెంతన సుదర్శన హోమపూజల్లో పాల్గొని అన్నదాన వితరణ కోసం రూ.50,116 రూపాయల విరాళాన్ని అందజేశారు.

కొనసాగిన భక్తుల రద్దీ...

యాదాద్రీశుడి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ కొనసాగింది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయాన్ని వేకువజామునే తెరిచిన అర్చకులు ఉదయం 5 గంటలనుంచే భక్తులకు స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామికి శుక్రవారం భక్తుల నుంచి 18 లక్షల 15 వేల 295 రూపాయల ఆదాయం సమకూరింది.